ENTERED

57384
to
57386

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

Entered

ఆగస్టు 29, 2010

దమ్మారో... మహమ్మారో...

హ్యాపీ బర్త్‌డే

(2010 ఆగస్టు 29నుంచి 2010 సెప్టెంబర్4 వరకు)

ఎన్. మణిదీప్
10సం॥, ఆగస్టు-29
ప్రసన్న-శివాజీ
మార్టూరు-ప్రకాశం

వి. కావ్య
సెప్టెంబర్-1
కృష్ణవేణి-జైపాల్‌రెడ్డి
కాటేదాన్-హైదరాబాద్

వి. మణికంఠ
5సం॥, ఆగస్టు-31
కోటమ్మ-వెంకటరంగయ్య
కంభం-ప్రకాశం

వి. శ్రావణి
8సం॥, ఆగస్టు-31
కోటమ్మ-వెంకటరంగయ్య
కంభం-ప్రకాశం

కె.లేయ
4సం॥, ఆగస్టు-29
అరుణ-బెల్తాజార్
కోవెలకుంట-కర్నూలు

టి. తేజాకిరణ్
7సం॥, సెప్టెంబర్-2
రమాదేవి-కనకాచారి
బాలాజీనగర్-సికింద్రాబాద్

వి. మన్విత(హన్సీ)
2సం॥, ఆగస్టు-30
విజేత-నాగేశ్వరరావు
మామిడికుదురు-తూ॥గో॥

శ్రీవిద్య
8సం॥, సెప్టెంబర్-2
విజయకల్పన-యోగానంద్
సింగరాయకొండ-ప్రకాశం

పి. భరత్‌తేజ-ప్రజ్వల
4సం॥, ఆగస్టు-2006
మానస-లక్ష్మయ్య
రంగాపురం-నల్లగొండ

ఆయేషా సిద్దిఖా
8సం॥, ఆగస్టు-29
రెహాన-ఖాజా
అలంపూర్-మ॥నగర్

కె. సిరి
2సం॥, ఆగస్టు-2008
స్వరాజ్యం-రాజు
బాగ్‌లింగంపల్లి-హైదరాబాద్

పి.రాకేష్‌కుమార్
5సం॥, ఆగస్టు-2005
సుప్రియ-నాగేశ్వరరావు
సంతరావూరు-ప్రకాశం

వి. తేజాస్వరూప్
1సం॥, ఆగస్టు-31
విజయలక్ష్మి-సాగర్
కొత్తగూడెం-ఖమ్మం

ఎ. జ్యోతి స్వరూప్
ఆగస్టు
పైడిరాజు-అప్పలరాజు
లక్కవరపుకోట-విజయనగరం

పి. క్రాంతికుమార్
8సం॥, ఆగస్టు-2002
సంతోష్-లక్ష్మయ్య
బ్రాహ్మణపల్లి-మ॥నగర్

దుర్గాభవాని
3సం॥, ఆగస్టు-29
లక్ష్మీభవాని-అచ్యుత్
త్రినాథపురం-విశాఖ

స్టాలిన్
2సం॥, ఆగస్టు-29
విమల-లక్ష్మణమూర్తి
శ్రీహరిపురం-విశాఖ

జి. హరిచరణ్‌తేజ
ఆగస్టు
సుశీలమ్మ-శ్రీనివాసులు
కొత్తపేట-కర్నూలు

డి. కృష్ణసాయి ప్రసాద్
సెప్టెంబర్-2
యశోదలక్ష్మి-వెంకటాచారి
వట్టిమర్తి-నల్లగొండ

ENTERED

మనలో మాట

తేల్చుకోవాలి మరి...



'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే' అని నిర్మొహమాటంగా చెబితే అంగీకరించలేనివాళ్లు సైతం- 'ధనం మూలం ఇదం జగత్' అంటే మాత్రం 'అవునవును' అని తలలూపేస్తారు. 'డబ్బుంటే కొండ మీది కోతైనా దిగొస్తుంది' అన్న ధిలాసా వెనక ఇంధనంలా పనిచేసే పవరేంటో మనకు తెలియంది కాదు. మనీ మేక్స్ మెనీ థింగ్స్ అని ఇంగ్లీషోడు ఊరకనే అనలేదు మరి!

పిండికొద్దీ రొట్టెలాగా- ప్రేమాభిమానాల వ్యక్తీకరణ కూడా డబ్బును బట్టే. తాజాగా చిరంజీవికి పుట్టిన్రోజు కానుకగా తనయుడు రామ్ చరణ్ తేజ దాదాపు నాలుగు కోట్ల ఖరీదైన రోల్స్ రాయస్ కారు కొనిచ్చి, తన ప్రేమను చాటుకున్నాడు! ఇలాంటప్పుడు పుత్రోత్సాహం ఎంతగా పొంగిపొర్లుతుందో వేరే చెప్పక్కర్లేదు! ముఖేష్ అంబానీ వాళ్లావిడ నీతూకి బర్త్ డే గిఫ్టుగా జస్ట్ రూ.250 కోట్లతో ఏకంగా ఒక విమానాన్నే కొనేశాడు! వ్యాపారంలోలాగానే ఈ వ్యవహారంలోనూ ముఖేష్ తమ్ముడు అనిల్ అంబానీ పోటీ పడ్డాడు. వాళ్లావిడ టీనాకు పుట్టిన్రోజు కానుకగా ఏకంగా ఒక దీవినే కొని ఇచ్చేశాడు! ఇవన్నీ చూసి- సామాన్యుల ఇళ్లల్లో కానుకల చిచ్చు రగలకుండా ఉంటుందా?

ఆమాటకొస్తే మన ప్రభుత్వాలేమయినా తక్కువ తిన్నాయా. పైగా సమర్పించుకున్న బహుమతుల గురించి బయటకు చెప్పకుండా ఉండాలన్నది కూడా మన పాలక మాన్యుల పెద్ద మనసు! గాలి సోదరులకు ఓబుళాపురం, అల్లునికి బయ్యారం, ఓ మంత్రి కుమారునికి అడ్డంగి కొండ, విదేశీ స్వదేశీ కంపెనీలకు విశాఖ కొండలు, సెజ్‌ల పేర రియల్ ఎస్టేట్లకు భూమి ఎట్‌సెట్రా... ఎట్‌సెట్రా... ఇవి మామూలు కానుకలా? వేలకోట్ల విలువైన సహజవాయు నిక్షేపాలను రిలయన్స్‌కు రాసిచ్చే ఔదార్యం మన ఏలికల స్వంతం. అస్మదీయులకు మన పాలకులు అందించే ఆఫర్లూ, కానుకలూ లెక్కకు అందేవి కాదు. అణుపరిహారం పై అమెరికా చెప్పిందానికి తలూపడం. తవ్వి చూస్తే మన పెద్దలు పొందిన, పొందుతున్న, సమర్పించిన, సమర్పిస్తున్న ఖరీదైన బహుమతుల జాబితా చాంతాడంత. సొంత సొమ్ముతో ఇచ్చుకుంటే అది వాళ్ల ఇష్టం! కానీ, జాతిసంపదను కానుకలుగా పంచేస్తుంటే- చూస్తూ ఊరుకోవాలా...? తేల్చుకోవాలి మరి...

★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	6
చిన్న కథ	...	7
క్రైమ్‌కథ	...	10
రుచి	...	11
చూద్దామా	...	12
అట్టమీది కథ	...	14
కొత్త పుస్తకాలు	...	20
నవ్వుల్ పువ్వుల్	...	21
బాలనేస్తాలు	...	22
మాటలకోట	...	24

ఇంకా...

స్ఫూర్తి ... 4

మార్గం చూపిన మార్క్స్... మార్పులు!

సినిమా కబుర్లు 8

పునఃప్రవేశంలో పునర్వైభవాలు?

కథ ... 18

అద్దె బతుకులు



సవివరంగా... గడియారాల సంగతులు

ఆగస్టు 8వ తేదీ స్నేహలో సాలార్‌జంగ్ మ్యూజియంలోని గడియారాల విభాగంలో ప్రదర్శించే పలురకాల గడియారాల గురించి సవివరంగా ఇచ్చారు. తెల్సాలో వింత వింత విషయాల గురించి తెలియచేస్తున్నారు. చాలా సంతోషంగా వుంది.

బత్తుల శ్రీరాములు, నార్కట్‌పల్లి.

కొబ్బరి రుచి అద్భుతం

ఆగస్టు 8 వ తేదీ ఆదివారం అనుబంధం సర్వజన పాఠక సపరివారంతో ఎనలేని సాహిత్యానుబంధాన్ని ఏర్పరచుకుంది. "పదాల పదనిసలు" లో పజిల్స్ చరిత్ర వివరాలను తెలిపినందుకు సదా పదాక్షర ధన్యవాదాలు. ఈ వారం రుచిలో కొబ్బరితో వివిధ రకాల వంటల గురించి చెప్పడం బాగుంది. మాతృభాషలో ప్రాథమిక విద్య అనే అంశం ఎంత విలువైనదో తెలుసుకున్నాం. 'చూద్దామా'లో సాలార్‌జంగ్ లోని గడియారాల సొగసుల్ని వివరించారు. సంతోషం.

టి.వి.డి.ఎస్. సీతారామారావు, విజయవాడ.

వ్యాయామ సందేశం

ఆగస్టు 15 స్నేహ అట్టమీది కథగా 'మరలిరాని మన సంపద' వివరణాత్మకంగా వుంది. ప్రతి చిన్న కదలిక సైతం వ్యాయామం అవుతుందన్న చరిత గారి సందేశం ఉపయుక్తంగా వుంది. 'లెన్స్ లో హంపి' చిత్ర మాలిక హృద్యంగా వుంది. శరత్ 'శేష ప్రశ్న' గురించి 'స్ఫూర్తి' లో చదువుతుంటే ఆ బుక్ చదివి తీరాలన్న కాంక్ష కలుగుతుంది. 'తెలుసుకుందామా' ద్వారా కెమెరా కథ, దాని పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకున్నాం. "సినిమా కబుర్లు" చాలా వాస్తవాలను వెల్లడించింది. సినిమా ఎంత గ్లామర్ ప్రపంచమైనా నిస్సిగ్గుగా వలువల విలువ లేకుండా బహిరంగంగా వచ్చేయడం భావి తరాలకు మంచిది కాదు. నటనకోసం జీవించాలి కానీ డబ్బుకోసం గడ్డి కరిచిన చందాన నగ్నత్వంతో నడయాడకూడదు. లేకపోతే వారి వారి వ్యక్తిగత జీవితాలు అస్తవ్యస్తమై అతలాకుతలమైపోతాయి. కవితలన్నీ హృద్యంగా వున్నాయి. మన దేశానికి ఫ్రీడం రావడం మాటెలా వున్నా ప్రతి ఫ్రీడం రోజుకి మన సమస్యల ఎజెండా మాత్రం పెరిగిపోతుంది. మన వాళ్లకి ప్రతి పంద్రాగస్టుకు దేశభక్తి, ప్రతి పండక్కీ దైవభక్తి పెరిగిపోతూనే వుంది మన నిత్యావసర ధరల్లాగే.

నేమాన సుభాష్‌చంద్రబోస్, శ్రీకాకుళం.

హంపి వెళ్లాలనిపించింది

ఆగస్టు 15 ఆదివారం అనుబంధం 'స్నేహ'లో ప్రచురించిన అట్టమీద కథ బాగుంది. బ్రిటీషు అరాచక పాలనకు నిరసనగా దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన మహోద్యమంలో ఎందరో సమరశీల పాత్ర పోషించారు. స్వతంత్ర పోరాటంలో కీలక ఘట్టం క్విట్ ఇండియా ఉద్యమం. బ్రిటీషు పాలనలో వాడిన వస్తువులు, కోహినూర్ వజ్రం, బుద్ధుని విగ్రహం గురించి తెలియజేశారు.. తంగిరాల చక్రవర్తిగారు అందించిన స్వాహా తంత్రం కవిత చాలా బాగుంది. 'తెలుసుకుందామా' ద్వారా కెమెరా పుట్టు పూర్వోత్తరాలు చక్కగా వివరించారు. 'తెల్సా'లో అందించిన బెలూన్ సోఫా ఎంతగానో ఆశ్చర్యపరిచింది. వ్యాయామం చేయడం ఎంత ఈజీనో 'వికాసం' ద్వారా తెలుసుకున్నాం. నవ్వుల్ పువ్వుల్‌లో జోక్స్ బాగుంటున్నాయి. 'బాల నేస్తాలు'లో పులిలో పాపని వెతకడం బాగుంది. చివరిపేజీలోని హంపి ఫొటోలు చూశాక ఎప్పుడెప్పుడు వెళ్లి హంపిని చూద్దామా అనిపించింది.

అనుపోజు సంతోషినాగరాజు, విజయనగరం.

అట్టమీద కథ నచ్చింది

ఈ వారం 'అట్టమీది కథ' మాకు చాలా నచ్చింది. మన ప్రాచీన సంపదగా వున్న నెమలి సింహాసనం, కోహినూర్ వజ్రం... ఇంకా ఇలాంటి ఎన్నో వస్తువులను మన దేశానికి వ్యాపార నిమిత్తం వచ్చిన బ్రిటీషువాళ్లు తీసుకుపోయారు. ఇప్పటి వరకు వాటి సంగతే పట్టించుకోలేదు. అది చాలదన్నట్టు ఇప్పుడు కూడా బడా నాయకులు కొందరు ఎవరికందింది వాళ్లు ప్రపంచ బ్యాంకు దగ్గర తాకట్టు పెడుతున్నారు. 'తెల్సా'లో మిర్చి మహిళ గురించి చదివి అమితాశ్చర్యానికి లోనయ్యాం. మిర్చిని తినటం మాటటుంచి మర్చిమిరప గింజలను కళ్లమీద జల్లుకోవడమేంటండీ బాబూ.

మనలో మన మాటండీ ఇంకా మనకు పంద్రాగస్టు వుందంటారా? ఫ్రీడమ్‌ని ఎప్పుడో ఫ్రీగా వదిలేసినట్టున్నారు. సినిమా కబుర్లలో నేటి హీరోయిన్ల గురించి చక్కగా చెప్పారు. వీళ్లని హీరోయిన్లనాలో లేక ఐటమ్ సాంగ్ గరల్స్ అనాలో వాళ్లే చెప్పాలి.

ఎం. మధులిక, గుంటూరు.

కెమెరా కన్ను

ఈవారం కెమెరాల గురించి 'తెలుసుకుందామా'లో వివరించిన తీరు బాగుంది. అసలు కెమెరా ఎలా తయారైందన్న దగ్గర నుండి ఎన్ని రకాల కెమెరాలు కాలానికి అనుగుణంగా మారుతూ వచ్చాయో తెలుసుకున్నాం. మరలిరాని మన సంపద అంటూ ప్రాచీన సంపద గురించి చక్కగా వివరించారు.

బి.మాధవ్. నల్గొండ.

★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...

ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...

సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:

CHENNAI:
044-42121947
హాలో: 0-9789099589

లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

చెన్నై ఫోన్ నెంబరుకు చేసినా తెలుగులోనే మాట్లాడతారు. యస్.టి.డి. చార్జీలు ఇప్పుడు నామమాత్రమే కనుక మీ పూర్తి పేరు, ఇంటి నెం. ఊరి పేరు, పిన్‌కోడ్‌లను తెలియజేసి రూ.**1000/-**లకు వి.పి.పి. ద్వారా పంపమని ఫోన్ ద్వారా తెలపండి. పోస్ట్‌మేన్‌కు రూ.**1000/-**లు చెల్లించి కోర్స్ పేకెట్ పొందగలరు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI

KVR INSTITUTE TM

AWARD WINNER

No.76 (TLCD), Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్, ఫ్రీ సి.డి. మరియు మెమరీ కోర్స్ ఇవన్నీ మొత్తం కలిపి వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు మొత్తం రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

.... Pin Code: [| | | | | |]

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **KARIMNAGAR:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:**93924 17745, 90304 55603. ● **SURYAPET:**D.No.2-263/1, Near: Mahatma Gandhi Statue, K.K.Road. **Cell:**92469 65030. ● **KHAMMAM:** Beside:Kaveri Restaurant, WyraRoad, **Cell:**94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex , **Cell:**98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:**9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near:Telephone Exchange. **Ph:**228800, **Cell:**9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex,D.I.Road, **Ph:**232502. **Cell:**98852 81530, 9052180134. ● **NANDIKOTKUR:** D.NO.16-59B,College Road, **Cell:**93904 44252,98494 92298. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:**93916 44633, 98855 12384. ● **KURNOOL: Shop** No.C-45, RMK Plaza,OPP: Kalukura Hotel. **Cell:**99855 01587. ● **DHONE:**Opp: Raja Theatre, Kothapeta, **Cell:**93904 95239 ,99480 32431 ● **HINDUPUR:**II Floor, Karnataka Bank Upstairs, Opp:Parigi Bus Stand, **Cell:**98495 96842,93472 21617 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:**93473 53709,92900 91456.

స్మృతి

ఫైడెల్ కాస్ట్రో

మార్గం చూపిన మార్టి... మార్క్సులు!

నేను మిషనరీ పాఠశాలలో చదివిన కాలం అంతటిలోను బైబిల్‌లో చరిత్రను చదువుతూనే ఉండేవాళ్లం. ఏడాదికేడాదికి మేము చదవాల్సిన బైబిల్ ప్రతి సైజు పెరుగుతుండేది. మరింత సబ్జెక్టు మేటరు జతవుతుండేది. బైబిల్లో చరిత్ర ఎప్పుడూ పాఠ్యాంశంగా ఉండేది. అది చాలా ఆసక్తికరంగా ఉండేది. అది ఎంతో ఉత్సాహం కల్గించే రీతిలో ఉండటంతో నేను దాన్ని బాగా ఇష్టపడే వాడిని. ప్రపంచం సృష్టించబడిన దగ్గరనుండి జలప్రళయం వరకు జరిగిన విషయాలు చిన్నపిల్లకు, కౌమారదశలో ఉన్నవారికి అద్భుతంగా అనిపిస్తాయి.

ఆ కథలన్నీ నాలో ఉత్సాహాన్ని రేకెత్తించాయి. బైబిల్‌లో వర్ణించిన ఆర్క్ నిర్మాణం, జలప్రళయం, ఎన్నో జంతువులు, ఆ జీవితం ఎలా ఉండేది? మోజెస్ కష్టాలు, ఎర్ర సముద్రాన్ని దాటడం, ఆర్క్ భూమి మీద వాలడం, చేరుకోబోయే ప్రపంచం, ఆ యుద్ధాలు, పోరాటాలు. బైబిల్ చరిత్రలోనే నేను మొదట యుద్ధం గురించి తెలుసుకున్నాను. అంటే యుద్ధ తంత్రంలో నాకు ఆసక్తి ఏర్పడింది. జెరికో గోడలను జోషువా ధ్వంసం చేయడం నుండి, యుద్ధభేరీల శబ్దాల వరకు, ఆలయాన్ని వట్టి చేతులతో ధ్వంసం చేసిన శాంసన్ బ్రహ్మాండమైన బలం వరకు నన్ను విశేషంగా ఆకర్షించాయి. ఆ పనులన్నీ నిజంగా ఎంతో ఉత్తేజకరమైనవి.



నేను మొదటిసారి "కమ్యూనిస్టు ప్రణాళిక" చూసినపుడు నాకెన్నో విషయాలపై వివరణ లభించింది. సంఘటనల వలయంలో ఉండి ఏదీ అర్థంకాక ప్రతి ఒక్కటీ మనుష్యుల పైశాచికత్వం వల్లనే జరిగినట్లు అనిపించినపుడు వారి తప్పులు, కుటిల మార్గాలు, ప్రాణాంతకమైన ప్రవర్తన - ఇవేకాక మనుష్యుల ప్రవర్తన, గుణగుణాలతో సంబంధంలేని ఇతర అంశాలను కూడా గమనించగలిగాను.

బైబిల్ చరిత్ర తర్వాత కొత్త నిబంధనలు వస్తాయి. దానిలో అనేక నీతి బోధలుంటాయి. మనకు బైబిల్‌లో ఉపయోగించిన పదాలతో పదే పదే వివరించబడతాయి. ఆ వివరణలు ఆసక్తికరంగా ఉంటాయి. క్రీస్తును శిలువ వేయడం, క్రీస్తు మరణం, వాటికి ఇచ్చిన అన్ని వివరణలు పిల్లలపైన, యువకులపైన తప్పక ప్రభావం చూపుతాయి.

తిరుగుబాటుతత్వంతోను, అన్యాయాన్ని తిరస్కరించడంతోను నైతిక విలువలను నీవు మిళితం చేసినట్లయితే ఇతరులు ఏమాత్రం పట్టించుకోని అనేక విషయాలు ఎంత విలువైనవో, వాటి స్థానం ఎంతటి ఉన్నతమైనదో నీకు అర్థం కావడం మొదలవుతుంది. ఆత్మ గౌరవం, అభిమానం, బాధ్యత లాంటి అంశాలు ప్రజల్లో రాజకీయ చైతన్యం ఆవిర్భవించడానికి పునాదిగా పనిచేస్తాయి. ప్రత్యేకించి నా విషయంలో ఇది జరిగింది. పేద, కార్మికవర్గ, రైతాంగ నేపథ్యం లేని నేను, నా రాజకీయ చైతన్యాన్ని హేతుబద్ధమైన ఆలోచన ద్వారా, అనుభూతుల ద్వారా, ప్రగాఢమైన నిబద్ధత ద్వారా పొందగలిగాను.

యాంత్రిక పద్ధతులు, హేతువిరుద్ధమైన విధానాలు, పిడివాద సిద్ధాంతాల ద్వారా నాలో ఎవ్వరూ మతపరమైన విశ్వాసాల్ని నెలకొల్పలేకపోయారు. నీకు మతపరమైన విశ్వాసాలు ఎప్పుడైనా ఉండేవా అని అడిగితే, నాకు ఎన్నడూ మతపరమైన విశ్వాసాలుగాని, భావాలు గాని లేవని కచ్చితంగా సమాధానం చెబుతాను. స్కూలులో ఆ భావనలు ఎవ్వరూ పాదుకొల్పలేక పోయారు. ఆ తర్వాత నాలో ఇతర విలువలు చోటుచేసుకున్నాయి. రాజకీయ విశ్వాసం ఏర్పడింది. అది నా అనుభవం ద్వారా, విశ్లేషణ ద్వారా, భావావేశం ద్వారా నా అంతట నేను ఏర్పరుచుకున్నది. నిస్వార్థమైన, ఉన్నతమైన భావావేశం లేకపోతే రాజకీయ అభిప్రాయాలకు ఎలాంటి విలువ ఉండదు. అలాగే ఉన్నతమైన అభిప్రాయాలు కూడ సరైన, న్యాయమైన భావనలపై ఆధారపడకపోతే దేనికీ ఉపయోగపడవు.

యూనివర్సిటీలో చేరటం నాకు ఒక మంచి అవకాశం. ఈ విషయం నిస్సందేహంగా చెప్పగలను. ఎందుకంటే అక్కడ నేనెంతో నేర్చుకున్నాను. నా జీవితంలో అతి ముఖ్యమైన విషయాలు కొన్ని అక్కడే నేర్చుకున్నాను. మన యుగానికి, కాలానికి చెందిన మహత్తర భావాలను అక్కడే తెలుసుకొన్నాను. ఇక్కడే నేను ఒక విప్లవకారునిగా, మార్టి భక్తునిగా మారాను. ప్రొఫెసర్ డిలియో రాజకీయ అర్థశాస్త్రంపై చేసిన ఉపన్యాసాలు విని మొదట ఊహాజనిత సోషలిస్టుగాను తరువాత సోషలిస్టుగాను మారాను. పెట్టుబడిదారీ రాజకీయ ఆర్థిక విధానం అర్థం చేసుకోవటం చాలా కష్టం. కాని అందులోని విషయాలు ఎంత అసంగతంగా, ఎంత అవివేకంగా ఉంటాయి అనే దాన్ని ఎత్తిచూపటం అంత సులభం.

యూనివర్శిటీలోను, లా స్కూల్‌లోను లభ్యమయ్యే రాజకీయ పుస్తకాలు చదివి ఊహాజనిత సోషలిస్టుగా మారినా తరువాతి కాలంలో నేను మార్క్సిస్టు లెనినిస్టునయ్యాను. రాజకీయ శిక్షణ ఇవ్వటం విప్లవకర చైతన్యాన్ని పెంచటం. యుద్ధం, స్వాతంత్ర్యం ఈ విషయాలపై నాకు గట్టి సంప్రదాయిక భావాలన్నాయి, అలాగే మార్టి రచనలు. నేను మార్టి ఆలోచనా విధానాల్ని సమర్థించేవాణ్ణి. వాస్తవానికి నేను స్వాతంత్ర్యం కోసం చేసిన యుద్ధాల గురించి దొరికిందంతా చదివాను. అప్పుడే వాటిలో ఉన్న ఆర్థికాంశాల గురించి, పెట్టుబడిదారీ విధానంలోగల అసంబద్ధతల గురించీ తెలుసుకోగలిగాను. నా సొంతంగా ఊహాజనిత ఆలోచనా విధానాన్ని అలవర్చుకున్నాను. అది ఊహాజనిత సామ్యవాదం. అసలైన శాస్త్రీయమైన సామ్యవాదం కాదు. నేను సంక్షుభిత విషయాల గురించే ఆలోచించేవాణ్ణి. ఎందుకు ప్రతి ఒక్కటి పద్ధతి లేకుండా ఉన్నాయి. సంపద కొన్నిచోట్ల పేరుకుపోయి ఉండటం. ఇంకొన్నిచోట్ల నిరుద్యోగం; కొన్ని చోట్ల ఆహారం సమృద్ధిగా ఉండటం, ఇంకొన్ని చోట్ల ప్రజలు ఆకలితో మాడిపోవటం. పెట్టుబడిదారీ విధానంలోగల అస్తవ్యస్థ స్థితి నాకు అర్థమవసాగింది. మాకు బోధించిన ఆర్థిక సూత్రాలు ఎంత అసంబద్ధమైనవో బోధపడసాగింది.

అందుకే మార్క్స్ సుప్రసిద్ధ రచన 'కమ్యూనిస్టు మ్యానిఫెస్టో' తొలిసారి చదివినప్పుడు అది నాపై గొప్ప ప్రభావం చూపింది. అలాగే యూనివర్శిటీలో లభ్యమయ్యే పాఠ్యపుస్తకాలు, ముఖ్యంగా "శ్రామిక

శాసనాల చరిత్ర". ఇది రాసిన వ్యక్తి తరువాత ఆ చరిత్రకే ఎసరుపెట్టాడు. అలాగే రావుల్ రోవా పుస్తకం, ఇతర రాజకీయ సంబంధమైన పుస్తకాలు. ఇంకో విధంగా చెప్పాలంటే చాలామంది ప్రొఫెసర్ల పుస్తకాలు చదివి నాలోని ఆలోచనలన్నీ శుద్ధి చేసుకున్నాను. నాకు పాపులర్ సోషలిస్టు పార్టీ నుండి కూడా చాలా పుస్తకాలందాయి. అదీ అరువుపై. ఎందుకంటే నా దగ్గర ఒకేసారి సరిపడా డబ్బులు ఉండేవి కాదు. అలా ఒకదాని తరువాత ఒకటిగా నా దగ్గర ఒక పూర్తి స్థాయి మార్క్సిస్ట్-లెనినిస్ట్ లైబ్రరీ తయారయింది. మా ప్రొఫెసర్లు అందించిన పుస్తకాలు తరువాత కాలంలో ఎంతో ఆత్రుతగా చదివాను.

1948లో నేను ఎలా ఉన్నాను? పూర్తిగా కాకున్నా దాదాపుగా నేనో కమ్యూనిస్టును. కమ్యూనిస్టు రాజకీయ సిద్ధాంతాలన్నీ నాకూ ఉన్నాయి. కానీ నాపై ఫ్రెంచి విప్లవం ప్రభావం బాగా ఉండింది. అన్నిటినీ మించి ప్రజా పోరాటాలు, ఎత్తుగడలు ముఖ్యంగా మిలిటరీ విషయాలు నాపై ప్రభావం చూపాయి.

నేను అప్పటికే అంటే మంకాడా మిలటరీ స్థావరాన్ని ముట్టడించే నాటికే మార్క్సిస్టు అవగాహన కలిగి వున్నాను. విప్లవకర భావాలు బలంగా అభివృద్ధి చెంది ఉన్నాయి. ఇదంతా నేను యూనివర్శిటీలో విప్లవ సాహిత్యాన్ని చదవటంవల్ల కలిగిందే.

ఇక్కడ వింత అంశమొకటి ఉంది. నేను పెట్టుబడిదారి రాజకీయ అర్థశాస్త్రం చదువుతూ ఉంటే నాకు ఎన్నో సోషలిస్టు నిర్ధారణలు తడుతూ ఉండేవి. ఎంతో హేతుబద్ధమైన ఆర్థిక వ్యవస్థతో కూడుకున్న సమాజాన్ని ఊహించుకునేవాణ్ణి. ఇదంతా నేను మార్క్సిస్టు సాహిత్యాన్ని చదవకముందు విషయం.

మార్క్సిస్ట్‌గా మారకముందు మా దేశంలో ఎక్కువగా ఆరాధింపబడే మార్టిని నేనూ ఆరాధించేవాణ్ణి. నేను మార్టి శిష్యుణ్ణి. మార్క్స్, మార్టి ఇద్దరి పేర్లు 'ఎం' అనే అక్షరంతో మొదలవుతాయి. కాబట్టి వారిద్దరి మధ్యా పోలికలు ఉన్నాయనుకుంటాను. మార్క్స్ జీవించిన కాలంలో, ఆ వాతావరణంలో కనుక మార్టి ఉండి వుంటే ఆయన కూడా భావజాలంతో అదే విధంగా ప్రవర్తించేవాడని, అదే నా నమ్మకం. మార్క్స్ యెడల మార్టికి చాలా గౌరవం ఉండేది. మార్క్స్ గురించి ఆయనొసారి ఇలా అన్నాడు "పీడితుల వెంటే వున్నాడు కాబట్టి అతను గౌరవార్హుడు". మార్క్స్ మరణించినపుడు కూడా అతని గురించి ఎంతో చక్కగా రాశాడు మార్టి.

మార్టి రచనలు చదివినట్టయితే అందులో సూటిగా తగిలే భావాలతో ఎవరైనా మార్క్సిస్టుగా మారవలసిందే. అయితే ఈ సమాజం వర్గాలుగా ఎందుకు విభజింపబడి ఉందో ఆయన వివరింపలేదు. ఆయన ఎల్లప్పుడూ పేదవారివైపునే ఉండేవాడు. సమాజాన్ని దోచుకునే వారిని తీవ్రంగా విమర్శించాడు.

నేను మొదటిసారి "కమ్యూనిస్టు ప్రణాళిక" చూసినపుడు నాకెన్నో విషయాలపై వివరణ లభించింది. సంఘటనల వలయంలో ఉండి ఏదీ అర్థంకాక ప్రతి ఒక్కటీ మనుష్యుల పైశాచికత్వం వల్లనే జరిగినట్లు అనిపించినపుడు వారి తప్పులు, కుటిల మార్గాలు, ప్రాణాంతకమైన ప్రవర్తన - ఇవేకాక మనుష్యుల ప్రవర్తన, గుణగుణాలతో సంబంధంలేని ఇతర అంశాలను కూడా గమనించగలిగాను.

సమాజం గురించి, చరిత్రగతుల గురించి, ప్రతి రోజూ చూసే విభజనల గురించి అర్థం చేసుకోనారంభించాను. లేనివాడు ఆకలితో అలమటించటం కొందరికి తమకు కావలసినదానికంటే ఎక్కువ ఉండటం, ఈ వర్గ విభజనలు - ఇవన్నీ చూడాలంటే ఏ పటాలు, సూక్ష్మదర్శనులు, దూరదర్శనులు అవసరంలేదు. కఠిన వాస్తవాలను అనుభవించడమే కాక అందులో బలిపశువుగా మారిన నాకంటే ఆ విషయాలు బాగా తెలుసుకోగానే వారెవరు? ఆ అనుభవాలు, భూస్వాములు - భూమిలేనివారు, నిరుపేదరైతులు వీరి మధ్య ఉండే పరిస్థితులు - ఇవన్నీ అర్థం చేసుకోవటంలో నేను ఎలా విఫలమవుతాను?

మా తండ్రి గురించి, బైరాన్‌లో పరిస్థితి గురించి ఇంతకు ముందే చెప్పాను. మా తండ్రి పెద్ద భూస్వామి అయినా ఎంతో, ఎంతో దయగలవాడని చెప్పి ఉంటాను. ఆయన రాజకీయ భావాలు మాత్రం భూస్వాములకు చెందినవే. ఆయనకు తన ప్రయోజనాలు జీతగాళ్ళ ప్రయోజనాల మధ్య విభేధాలున్నాయని తెలిసే ఉంటుంది. అయినా సరే ఎవరైనా ఏదైనా అడిగితే లేదని చెప్పటంకాని, సహాయం కోసం జరిగేది వస్తే చేయకపోవడం కాని ఎప్పుడూ ఉండేది కాదు. అదీ చాలా ఆసక్తి కలిగించే అంశం.

మా తండ్రి భూముల చుట్టూ పెద్ద అమెరికా జమిందారీ వాసుల భూములుండేవి. ఆయనకు పెద్ద భూకమతాలు ఉండేవి. చుట్టూ వేల హెక్టార్లలో పరచుకొని మూడు పెద్ద చక్కెర మిల్లులుండేవి. అందులో ఒక దానికి లక్షా ఇరవై వేల హెక్టార్లు ఇంకోదానికి రెండు లక్షల హెక్టార్ల భూమి ఉండేది.

చెరకు కోతల తరువాత పంటలేవీ లేని సమయంలో చాలా మంది మా ప్రాంతానికి వచ్చేవారు. వారు మా తండ్రితో మాట్లాడేవారు. "నాకు ఫలానా సమస్య వచ్చింది; మేము ఆకలితో ఉన్నాము; మాకు ఏదైనా కావాలి, ఏదైనా సహాయం, సరుకు అప్పుగా ఇప్పించండి" ఎప్పుడూ అక్కడ పని చేసి ఉండని వారు కూడా "మాకు పని కావాలి; పని ఇప్పించండి" అని అడిగేవారు. క్యూబాలోకెల్లా అతి శుభ్రమైన చెరకుపొలాలు మా తండ్రిగారివే. సంవత్సరంలో ఇతరులు ఒకే పంటవేస్తే మా తండ్రి మూడు లేదా నాలుగు పంటలేసేవాడు. ఎవరైనా సమస్యతో వస్తే దాన్ని పరిష్కరించలేకపోవడం నేను చూడలేదు. కొన్నిసార్లు గొణుక్కున్నా, విసుక్కున్నా కాని సహాయం మాత్రం అందేది. వాటన్నిటిపై ఆయన దయ పైచేయిగా నిలిచేది. అదీ ఆయన వ్యక్తిత్వం.

సెలవు రోజుల్లో నేను పని చేయాలి. నేను యవ్వనంలోకి అడుగిడుతున్న రోజుల్లో నన్ను ఆఫీసుకు తీసుకెళ్ళేవారు. స్టోర్‌లో పని చేయించేవారు. సెలవుల్లోనూ కొన్ని రోజులు పని చేయాల్సిందే. అదీ నా స్వంతంగా చేసిందేం కాదు. నాకు వేరే మార్గం

మార్క్సిస్ట్‌గా మారకముందు మా దేశంలో ఎక్కువగా ఆరాధింపబడే మార్టిని నేనూ ఆరాధించేవాణ్ణి. నేను మార్టి శిష్యుణ్ణి. మార్క్స్, మార్టి ఇద్దరి పేర్లు 'ఎం' అనే అక్షరంతో మొదలవుతాయి. కాబట్టి వారిద్దరి మధ్యా పోలికలు ఉన్నాయనుకుంటాను. మార్క్స్ జీవించిన కాలంలో, ఆ వాతావరణంలో కనుక మార్టి ఉండి వుంటే ఆయన కూడా భావజాలంతో అదే విధంగా ప్రవర్తించేవాడని, అదే నా నమ్మకం. మార్క్స్ యెడల మార్టికి చాలా గౌరవం ఉండేది.

లేదు. ఎంతో మంది పేద ప్రజలు వట్టి చేతుల్తో రావటం, చింపిరి గుడ్డలతో, ఆకలితో వచ్చి ఎప్పుడు చీటీ దొరుకుతుందా స్టోర్‌లో ఏదైనా తీసుకుందామన్నట్లు వచ్చేవారు. అమెరికా వారి ఆధీనంలోని జమీందారీ భూములతో పోలిస్తే ఇక్కడి పరిస్థితి ఓ ఒయాసిస్సుగా అనిపించేది. అదీ పంటలులేని కాలంలో.

మార్క్సిస్టు సాహిత్యాన్ని అందుకొని విప్లవకర భావాలు వంటపట్టించుకున్నాక సంపదకూ పేదరికానికి, పెద్ద భూకమతాలుకల వారికి - ఏమీ లేని వారికి మధ్య ఉండే వ్యత్యాసం తెలియసాగింది. స్వయంగా చూసి, అనుభవించిన నాకు సమాజంలో వర్గాలు ఏర్పడటం గురించీ, ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడీ చేయటం గురించి మరెవరు విశదీకరించాలి?

మీకు నైతిక కొన్ని విలువలుండీ, తిరుగుబాటు స్వభావం ఉండీ, ప్రపంచం గురించి సమాజం గురించి అర్థం చేసుకోవటంలో నాకు సహాయపడిన రీతిలో ఎవరైనా కొద్దిగా లోతుగా వివరిస్తే - యదార్థమైన ఈ రాజకీయ జ్ఞానం చూసే ప్రభావానికి లోనవకుండా ఎలా తప్పించుకోగలరు? నేను ఆ సాహిత్యం వైపు పూర్తిగా ఆకర్షితుడనైనాను; నన్ను అది పూర్తిగా వశపరుచుకుంది.

("నా తొలి జీవితం" నుంచి)

కవిత్వమ్

నా ఆవేదన

నాకేమయిందిప్పుడు
హృదయం ఘనీభవించిందా?
ఏ దృశ్యం చూసినా కళ్లంట నీళ్లురావు, శరీరం
పులకరించదు
కళ్లు ఎరుపెక్కవు, చెమట పట్టదు
హృదయస్పందనంలో మార్పే వుండదు
నాకేమయిందిప్పుడు?
నేనిప్పుడు వృద్ధుడనైపోయాను
పేదరాసి పెద్దమ్మ
ఆకాశం మీద కుంకం ఎండబోసిందంటే
కళ్లప్పగించి చూసేవాడిని
సంధ్యారాగాన్ని మనసులో నింపుకుని
ఆనందంగా ఎగిరేవాడిని
మామయ్య చంద్రహాసోపాఖ్యానం
చదువుతుంటే విని ఏడ్చేవాడిని
మళ్లీ మళ్లీ చదివించుకుని
మళ్లీ మళ్లీ ఏడ్చేవాడిని
ఇజబెల్లా చదువుతూ
కన్నీటితో తలగడ తడిపేసేవాడిని
నాకేమయిందిప్పుడు?
ఔను నేను వృద్ధుడనైపోయాను
ఈనాడు నాకు ఏ అనుభూతి కలగడం లేదు
ఒక ఆవేశం లేదు, ఆక్రోశం లేదు, ఆక్రందన లేదు
ఆనందం లేదు, విచారం అంతకంటే లేదు.
రంగుల వంతెన
'ద రెయిన్‌బో'నెక్కి
కింద ప్రవహిస్తున్న
భూలోకాన్ని చూసి
ఆనందంగా గంతులు వేసిన నాకు
ఇప్పుడు హరివిల్లు వర్ణ విశ్లేషణ మాత్రమే.
పక్కింటి వదినగారి మీదే మా ఆవిడ చూపు
మన దృష్టంతా అలంకారాలమీదే, ఆత్మమీద కాదు
నడకల రీతులు చూస్తాను
అలంకారాలలో ఇనుమడించిన
అందాలు చూస్తాను
కాని నిసర్గ రమణీయమైన
నగ్న సౌందర్యాన్ని దర్శించలేను
అందుకోలేను
భవభూతి రసార్ణవంలో
మునిగిపోకుండా
వెలుపలికి వచ్చిన నేను
రసోత్పత్తి గురించి ఆలోచిస్తాను
రసనిష్పత్తి గురించి రాసేస్తాను
నా నాలుక మొద్దుబారిపోయింది
ఐనా వండినవాడి పేరు చెప్తే
పాకాల రుచి చెప్పేస్తాను
వాడిన పదార్థాలు తెలుసుకుని
పదార్థాల రుచి చెప్పేస్తాను
పదాల అర్థాలు నాకు బాగా తెలుసు
మీరు ఆస్వాదిస్తారు, అనుభవిస్తారు
నాకా అదృష్టం ఏనాడోపోయింది
నేను వృద్ధుడినైపోయాను కదా!
నాకీ స్థితప్రజ్ఞ వద్దు
నాకీ పాండితీ పటిమ వద్దు
నాకీ డిగ్రీలు వద్దు
తల్లి ఒడిలోని కంగారులా
వింత కన్నులతో లోకాన్ని చూసే
అనుభూతి కావాల్సినప్పుడు నాకు
సంపుర్ణానుభవంతో
అనుభూతిపూర్ణం అయిపోయిన నేను
దుశ్శాలువలు కప్పకొన్న
ముదురు వెదురు బొంగును
మీ ముందు నిల్చున్న నేను.

-డా॥ అజాద్ సవర



యుద్ధనీతి

దుఃఖాన్ని జయించడం
యుద్ధనీతే
మనిషి ప్రకృతితో
పోరాడడమే కాదు
తనతో తానూ పోరాడుతున్నాడు
ఏ శక్తులు తనను ప్రభావితం
చేస్తున్నాయో
వాటిని అధిగమిస్తూనే వున్నాడు
అవును
వారు తమ అద్దాలు
తామే చూసుకుంటూ
నడుస్తున్నారు
సమాజానికి బింబ ప్రతిబింబ
భావం వున్న విషయం
వారికే తెలియదు
వారు నీతిని నిర్వీర్యం చేశారు
ఆచరణకి, భాషకి మధ్య
అడ్డుగోడ కట్టారు
మనుషులు రాళ్ల గుట్టలుగా
మారాక, పురోగమనం ఎక్కడ వుంది
చలనా చలన ప్రకృతులన్నింటికీ
హేతువు ఒక ఇరుసు
ఈ 'సూపర్ మ్యాన్' లందరూ
అభద్రతలో ఎందుకున్నారు?
స్వాములోర్ల జీవితాలు
శృంగార దృశ్య కావ్యాలెందుకు?
బాహ్య ప్రకృతికి
అంతః ప్రకృతి మధ్య
వీరు నిర్మిస్తున్న గోడలు కృత్రిమమయినాయి
జీవన భద్రతకోసం
వీళ్ల చుట్టూ ప్రహరీలు
నిర్మించుకుంటున్నారు
కొండరాళ్లనుండి
ప్రవహిస్తున్న
సెలయేరు చప్పళ్లతో
వస్తున్న ధ్వని ఎందుకు
మనల్ని ఆహ్లాదపరుస్తుంది
ఆ నృత్యంలో చూపిస్తున్న వధ
మనిషిలోని క్రూరత్వానికి
ప్రతీక కదా
ఆ భరతనాట్యంలోని రెండో పార్శ్వం
మనకు ఏమి చెబుతుంది?
ఆంగిక చలనం విధ్వంసమా
నిరాయుధ ఆయుధీకరణా
అవును
బహువర్ణనలన్నీ
నేడు నిజమైనవేమీ కావు
దేన్నుంచి పారిపోవాలనుకుంటున్నారో
దాన్నే దృశ్యమానం చేస్తున్నారు
ఈ ద్వంద్వ ప్రకృతుల నుండి
విముక్తమయ్యేదెన్నడో
నేటి ప్రకృతి వికాసానికి
ఒక కాన్వాస్ వుందా!
దుఃఖం దేన్ని ప్రేరేపిస్తుంది
యుద్ధాన్నా! ఆత్మ హననాన్నా
విజేతంటే జయించినవాడే
సానుభూతి, ఒక్క అభూత క్రియ
మనిషిని నిర్వీర్యం చేసే
అన్ని ప్రేరణలు కృత్రిమమైనవే
ఆ వికసిస్తున్న మొగ్గ ఆ జడివానను ఎదుర్కొంది
ప్రకృతితో పోరాడడమే
విజయ పతాక

- కత్తి పద్మారావు

చిన్నకథ

సరస్వతి

"ఛీ.. ఛీ.. ఇల్లంతా పుస్తకాలే! బీరువాలో... అటకలమీద... కిటికీల్లో... మంచాలకింద" ....ఇల్లు ఊడుస్తూ గాయత్రి చిరాకు పడుతోంది.

"అమ్మా.. ఈ పుస్తకాల్లో ఏం వుంటాయి?" అన్నాడు పదేళ్ళ వాసు.

"ఆ ఏం వుంటాయి. నా బొంద. సంస్కృత పద్యాలు.. శ్లోకాలు.. పురాణాలు.. ఛీ..ఛీ.. చంటివాడికి డస్ట్ ఎలర్జీ వీటివల్ల వస్తోంది" అంటూ విసుక్కునే గాయత్రిని భర్త రాజారావు సమీపించి "చిన్నగా మాట్లాడు. అమ్మ బాధ పడుతుంది. ఏదో ఆలోచన చేద్దాం. ఒకటా రెండా! ఓ పెద్ద లేలాండ్ లారీడు వుంటాయి.." అన్నాడు.

"మామగారి మందులకు, హాస్పటల్ బిల్లులకు... లక్షలైనాయి. గోద్రెజ్ బీరువాలన్నా మన వాటాగా తీసుకుందాం. ఆ పుస్తకాలు చెత్త కొనే రమేష్‌కు కాటాకు వేస్తే కిలోకు 4 రూపాయలిచ్చినా 30, 40 వేలు దక్కుతాయి. 12 బీరువాలు మనం దక్కించుకోవచ్చు" అంది గాయత్రి.

"అన్నయ్య ఏం అంటాడో! అడిగి చూద్దాం!" అన్నాడు రాజారావు.

"ఆ మీ అన్నయ్య అగ్గిపెట్టె అంత అపార్ట్‌మెంట్లో అఘోరిస్తున్నాడు. అమ్మకు అన్నం పెట్టలేడు కానీ అప్పుచేసి తద్దినాలు.. మాసికాలు యేడుగులు పెట్టాలంటాడు. మనకేదో ఎస్టేట్లు వున్నట్లు!" అంది విసుగ్గా గాయత్రి.

"ఇదిగో గాయత్రి మీ మామగారు గొప్ప ప్రజాకవి. నీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడకు. వారి తండ్రిగారు స్వాతంత్ర్య సమరయోధులు. వారి ఆశయాలు, ఆలోచనలు మీకు అక్కర్లేదు. కానీ వారి ఆస్తులు, స్థలాలు కావాలి" అంది పోతన భాగవతాన్ని చదువుతూ బైటికొచ్చిన సరస్వతమ్మ.

నల్లా దగ్గర మాట్లాడుకునే అమ్మలక్కల్లా అత్తా, కోడలు, కొడుకు పోట్లాడుకున్నారు. 'మెజారిటీ ఈజ్ అథారిటీ' అనే భారత ప్రజాస్వామ్యరీతి, నీతి, ఆ సాయంత్రం రాజ్యమేలింది. సెల్‌ఫోన్ రాకతో సమాచార విప్లవం వేగవంతం అయింది అన్నట్లుగా.. అన్నదమ్ములిద్దరూ కోడళ్ళిద్దరూ కీర్తి శేషుడైన కవి కామేశ్వరరావు గారి జ్ఞాన సంపదను లారీల్లోకి క్షణాల్లో ఎక్కించేశారు.

రోదిస్తూ బిగ్గరగా "నా పుస్తకాలు.." అంటూ పుస్తకాల మూటలపై పడి సరస్వతి పిచ్చిదానిలా తల బాదుకుంటూ కుప్పకూలిపోయింది.

కేకలు, అరుపులకు పక్కవాళ్ళు, వీధిన పోయే వాళ్లు ఏకమైనారు. లోపలికొచ్చి వివరాలు తెల్సుకుంటున్నారు. రైతు పంటను కల్లం నుండి గుంజుకుని తీసుకెళ్లే భూస్వామిలా పుస్తకాల బస్తాలు లారీల్లోకి విసురుతున్నారు. చెత్త కాగితాలు కొనే రమేష్, అతని పనివాళ్లు. తెలుగు సినిమాల్లో హీరో వచ్చినట్లుగా కలయా, వైష్ణవ మాయా అన్నట్లు రఘుబాబు వచ్చాడు అక్కడికి. "అమ్మా మాస్టారి బుక్స్ నా పరిశోధన కోసం తీసుకెళ్లాను. తెచ్చి ఇవ్వడం కొంచెం ఆలస్యమైంది" అంటూ తాను తీసుకెళ్లిన పుస్తకాలు బయట నిలబడ్డ కొడుకులకు ఇచ్చాడు. వాటిని కనీసం చూడకుండానే రాజారావు కాటాలో గిరాటేశాడు. పురాణం సూరి శాస్త్రిగారి 'నాట్యంబుజం', సోమంచి యజ్ఞ నారాయణ శాస్త్రి గారి "నట ప్రకాశం", కోడూరిపాటి సరస్వతి రామారావు "రంగస్థలం" నాటకం ... ఇంకా చతుర్వేద సంహిత గ్రంథం...

"ఆ....ఏమిటా పిచ్చిపని? ఆ పుస్తకాల విలువ మీకు తెలుసా? అన్నాడు రఘుబాబు.

"మాకు మా నాన్న బాకీలే ముఖ్యం. ఆ పుస్తకాలు మా కెందుకు?" అన్నాడు రాజారావు.

"మీ మాస్టారి పుస్తకాలన్నీ ఇలా కాటాకు వేస్తున్నారు బాబూ. నీవైనా ఈ పిచ్చిపని ఆపు. ఈ పిచ్చితల్లి కడుపుమంట చల్లార్చు" అంది సరస్వతమ్మ.

"ఇదిగో రమేష్. నువ్వు ఈ పుస్తకాలకు ఎంత డబ్బు ఇచ్చావు" అన్నాడు రఘుబాబు.

తూకం పని పూర్తికాగానే చెబుతాను. వంద కిలోలు వుంటాయి అన్నాడు. సరే లారీ కిరాయి నేను ఇస్తాను. ఈ పుస్తకాలన్నీ నేను కొన్ని తీసుకెళతాను. నువ్వు తిరిగి వెళ్లు. అని రమేష్‌ని పంపేశాడు రఘుబాబు.

చూడు రాజారావు.. మీరు మధ్య తరగతి కుటుంబీకులే. అద్దె ఇళ్లల్లో ఇవి భారమే. కాదనను. ఏ విజ్ఞాన కేంద్రానికో, గ్రంథాలయానికో దానం ఇస్తే మీ నాన్నగారి పేరు, కీర్తి నిలుస్తాయి. నాలాంటి పరిశోధకుడికి ఉపయోగపడతాయి. ఇలా చెత్తలో పడేసి కాటా వేసి బీరువాలు, ఆస్తులు పంచుకున్నట్లు పంచుకుంటే ఎలా? ఆయన ఆశయాలు మీకు ఎలాగూ అక్కర్లేదు. ఆయన గ్రంథాలన్నీ జాతికి అందించండి" అన్నాడు రఘుబాబు.

"మా అప్పులు, బాకీలు, బాధలు ఎలా తీరతాయి" అన్నారు కోడళ్లిద్దరూ.

"బాబూ ఇదీ వరస. అమ్మకు ఒక ముద్ద పెట్టడానికి వీళ్ల చాలా ఇబ్బంది పడుతున్నారయ్యా" అంది సరస్వతమ్మ ఏడుస్తూ.

"సరే మీకు నేను 2 లక్షలు ఇస్తాను. అమ్మను బాధపెట్టకండి. మీ పుస్తకాలు నేను కొన్నాను అనుకోండి. వాటిని ఏ సుందరయ్య లైబ్రరీకో, బ్రౌన్ గ్రంథాలయానికో అందిస్తాను" అన్నాడు రఘుబాబు.

"నీకు అంత డబ్బు ఎలా వచ్చింది?" అన్నాడు రాజారావు.

"నాకు ఫెలోషిప్ వచ్చింది. 3 సినిమాలకు కథలు రాస్తున్నా. ఐనా మీకు నా స్థితి గురించి అనవసరం. మీకు నేను డబ్బు ఇస్తాను. అమ్మను బాధ పెట్టకండి" ఇదిగో చెక్ అంటూ బ్యాగ్‌లోంచి చెక్‌బుక్ తీసి 2 లక్షలు రాసి వారికి ఇచ్చి, సరస్వతమ్మకు నమస్కరించి బయటికి నడిచాడు.

ఇంట్లో చిన్నోడు టీవీ బిగ్గరగా పెట్టాడు. "మాతృదేవోభవ అన్న మాట మరిచాను" అంటూ పాండురంగడి చిత్రంలోని పాట వస్తోంది. సిగ్గుతో రాజారావు, గాయత్రి, పెద్ద కొడుకూ కోడలు వారి వారి గదుల్లోకి వెళ్లిపోయారు. కాటాలోంచి కింద పడ్డ పుస్తకాలు చేబూని విశ్వసారస్వత విజేతలా లారీ ఎక్కిన రఘుబాబును గుమ్మంలోంచే ఆశీర్వదించింది సరస్వతమ్మ.

- తంగిరాల చక్రవర్తి

"ఆ....ఏమిటా పిచ్చిపని? ఆ పుస్తకాల విలువ మీకు తెలుసా? అన్నాడు రఘుబాబు.

"మాకు మా నాన్న బాకీలే ముఖ్యం. ఆ పుస్తకాలు మా కెందుకు?" అన్నాడు రాజారావు.

"మీ మాస్టారి పుస్తకాలన్నీ ఇలా కాటాకు వేస్తున్నారు బాబూ. నీవైనా ఈ పిచ్చిపని ఆపు. ఈ పిచ్చితల్లి కడుపుమంట చల్లార్చు" అంది సరస్వతమ్మ.

"ఇదిగో రమేష్. నువ్వు ఈ పుస్తకాలకు ఎంత డబ్బు ఇచ్చావు" అన్నాడు రఘుబాబు.





పునః ప్రవేశంలో పునర్వైభవాలు?

-పీపీ

ఉబలాటం, ఊగిసలాట, ఉత్కంఠ, ఉపశమనం లేదా ఉపసంహారం - పునఃప్రవేశ పర్వంలో తారాపథ అనుభవం. అసలు అందరితో ఆహా వోహో ల ఆ రంగం నుంచి తప్పుకోవడమే అయిష్టంతో వుంటుంది. అనివార్యంగానో, అనుకోకుండానో, అపజయాల వల్లనో లేక మరింత పెద్ద ఆశల వల్లనో మొహానికి రంగు పూసుకోవడం మానేసిన వాళ్లకు కూడా అదో వదలని ఆకర్షణలా వెంటాడుతూనే వుంటుంది. అందుకే అయ్యో అనిపిస్తూ నిష్క్రమించిన వాళ్లు కూడా అదిగో ఇదిగో వచ్చే అవకాశాలున్నాయంటూనే వుంటారు. కళానురక్తి, అనుభూతి మర్చిపోలేనిది వదులుకోలేనిది అని అర్థం చేసుకుంటాం మనం. అయితే పునరాగమన గాథలన్నీ పునర్వైభవ హారతులయ్యాయా అంటే వూహూ అని తలూపాల్సి వస్తుంది. రంగం నుంచి తప్పుకున్నామన్న వారు పున: ప్రవేశించి మళ్లీ అంతే వేగంగా వెనక్కు పోవడం ఎక్కువగా జరుగుతుంటుంది. మలి ఇన్నింగ్స్‌గా చెప్పబడే ఈ దశలోనూ ఘన విజయాలు నమోదు చేసుకున్నవారు తక్కువేనని చెప్పాలి.

ప్రజారాజ్యం అధినేత మెగాస్టార్ చిరంజీవి మరోసారి వెండి తెరపై తళుక్కుమనబోతున్నాడన్న వార్త ఈ ఉపోద్ఘాతమంతటికీ నేపథ్యం. 'అందరి వాడు, జై చిరంజీవ' తర్వాత కొత్త చిత్రాలు లేని చిరంజీవి కుమారుడి 'మగధీర' లో మాత్రం కాస్సేపు కనిపించి అలరించారు. కాని ఇప్పుడు పూర్తి స్థాయిలోనే మళ్లీ నటిస్తారన్న వార్త అధికారికంగా ఆయన నట వారసుడి నుంచే వచ్చింది. ఆయన కూడా ఆ మేరకు అనేక సంకేతాలు వదులుతూనే వస్తున్నారు. ఈ చిత్రంలో ఆయనే కథానాయకుడుగా వుంటాడని కూడా రాంచరణ్ తేజ చెప్పడంలో ఉద్దేశం క్యారెక్టర్ యాక్టర్ పాత్రల వంటివి వేయబోవడం లేదన్న స్పష్టత కూడా వుంది. షరా మామూలుగా అభిమానుల కోరిక మేరకు నటిస్తున్నారని ఒక మాట, నూట యాభయ్యవ చిత్రం కనక పూర్తి చేయాలనుకుంటున్నారని మరో మాట వినిపిస్తున్నా ఇందులో వ్యూహాత్మక ప్రయోజనాలు కూడా వున్నాయి.

వాస్తవానికి తన ముందు తరం హీరోలతో పోలిస్తే చిరంజీవి త్వరగానే తప్పుకున్నారని చెప్పాలి. గట్టిగా నటించింది పదేళ్లు. ఆ పదేళ్లలోనే తక్కిన పెద్ద హీరోలు ఒకరికి ఇద్దరు కలిసినన్ని విజయాలు అంతకు మించి వసూళ్లు తెచ్చిపెట్టారు. అయితే తొంభైల నాటికే తన తరం మారిందన్న వాస్తవాన్ని ఆయన తెలుసుకోగలిగారు. అందుకే వరుస పరాజయాల తర్వాత తనుగా కొంత వ్యవధి తీసుకుని 'హిట్లర్' చిత్రంతో పెద్దరికంగా వచ్చారు. 'మాస్టారు' కూడా ఆ కోవలోదే. 'బావగారు బావున్నారా, చూడాలని వుంది' వంటివి మేకప్‌లోనూ టెక్నిక్‌లోనూ కొత్తగా ఆయనను చూపించాయి. తర్వాత భారీ అంచనాలతో 'మృగరాజు' వంటి చిత్రం తీస్తే ఫలితం దక్కలేదు. ఆ దశలోనే 'ఇంద్ర' తర్వాత 'ఠాగూరు' వంటి చిత్రాలు తీసి ఘన విజయం సాధించడంతో పాటు రాజకీయ ప్రవేశానికి సంబంధించిన వూహలకూ వూపిరి పోశారు. తర్వాత దాన్ని నిజం చేశారు కూడా.

రెండేళ్ల కిందట పార్టీ స్థాపించిన సందర్భంలో తను నటించే అవకాశం లేదని ఆయన గట్టిగానే చెప్పారు. అయితే పార్టీ ఆయన ఆశించిన విజయాలు సాధించలేకపోయింది. అనేక అపశృతులూ, అపజయాలు అనుభవాలు... అంతకు ముందు తమ్ముడు పెద్ద స్టార్ అయితే ఈ కాలంలో మేనల్లుడు, కుమారుడు కూడా రాణించడం.. అయినా రాజకీయంగా అనేక విమర్శలు వివాదాలు... వీటన్నిటి తర్వాతనే చిరంజీవి మళ్లీ మెగాస్టార్ ఇమేజిని పునరుద్ధరించుకోవాలని భావించివుంటారు. ఆ చిత్రం ఏమిటి వంటి విషయాలన్ని ఇప్పటికి ఇంకా గోప్యమే అయినా ఆయన భవిష్యత్తుకు దోహదం చేసే రీతిలోనే వుండొచ్చు. కళాకారుడుగా మళ్లీ నటించే హక్కు ఆయనకు వుంటుంది. కాని జయాపజయాలు అనేక అంశాలపై ఆధారపడి

వుంటాయి. ముందే చెప్పినట్టు చలన చిత్ర రంగంలో ద్వితీయ ప్రవేశాలన్నీ విజయగాథలేమీ కావు.

చిరంజీవి రాజకీయాలలోనూ చలన చిత్ర రంగంలోనూ ఆద్యుడైన ఎన్టీఆర్‌నే తీసుకుంటే – ఆయన పార్టీ స్థాపించిన తర్వాత కూడా రెండు నెలలు వ్యవధి తీసుకుని 'నా దేశం' అనే చిత్రంలో నటించి వచ్చారు. దాంట్లో హడావిడిగా ఆయన పార్టీ సందేశాలు జొప్పించినా పెద్దగా విజయం సాధించలేదు. కాని ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశం ఘన విజయం సాధించింది.

ఇక ముఖ్యమంత్రి పదవిలో వుండగానే 1987లో ఆయన మళ్లీ నటిస్తానని ప్రకటన చేశారు. దానిపై బోలెడు దుమారం, రాజ్యాంగ సమస్యలు. చివరకు అది ఆయన వ్యక్తిగత నిర్ణయమని కోర్టు వదిలేసింది. రాజకీయ ప్రముఖుల సమక్షంలో అట్టహాసంగా 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' మొదలైంది. చిత్రంలో అరగంట కూడా వుండని మేనక పాత్ర ఎవరు వేస్తారన్న దానిపై బోలెడు వూహాగానం నడిచి చివరకు మీనాక్షి శేషాద్రి ఆ పాత్ర వేశారు. అయితే చిత్రం పూర్తి కాకుండానే ఎన్నికలు రావడం, ఆయన ఓడిపోవడం వంటివి జరిగాయి. మళ్లీ 1991 ఎన్నికల నాటికి దాన్ని విడుదల చేశారు. ఇంత ఆర్భాటమూ దాన్ని విజయవంతం చేయలేకపోయింది. కేవలం రెండు వారాలు కూడా అది సరిగ్గా ఆడలేదు. ఆ దశలోనే 'సామ్రాట్ అశోక, మహాకవి శ్రీనాథ' చిత్రాలు కూడా వచ్చినా అదే పరిస్థితి. మళ్లీ మోహన్‌బాబు స్వయంగా నిర్మించిన 'మేజర్ చంద్రకాంత్' తో గాని ఆయన ఘన విజయం చవి చూడగలిగారు. అదే ఆయన ఆఖరి చిత్రం కూడా. ఆ చిత్రం విజయోత్సవంలోనే తన ద్వితీయ వివాహ ప్రకటన చేసి సంచలనం కలిగించారు.

అక్కినేని కూడా ఇంచుమించు ఈ దశలోనే పునరాగమన ప్రయత్నం చేశారు. సీతారామయ్యగారి మనవరాలు, బంగారు కుటుంబం, ఆత్మ బంధువులు' వంటి చిత్రాల్లో పెద్దరికపు పాత్రలు వేసిన ఆయన తర్వాత 'కాలేజీ బుల్లోడు'తో తన వయసుకు తగిన హీరో పాత్రను వేసి మెప్పించారు. దాని కొనసాగింపు 'ప్రాణదాత, పార్థసారథి' వంటివి. ఇలాంటివి కూడా పెద్ద సంఖ్యలోనే వున్నాయి గాని ఆయనకు అంతకు ముందున్న పేరుతో పోలిస్తే లెక్కలోవి కావు. వయసు బాగా ఎక్కువైన తర్వాత ఆయన ఈ పాత్రలు కూడా మానేశారు.

వారిద్దరి తర్వాతి హీరోలైన కృష్ణ, శోభన్ బాబులు కూడా ఇలాంటి ప్రయోగాలు చేయకపోలేదు. కృష్ణ గ్యాప్ తర్వాత 'పచ్చని సంసారం, నెంబర్ వన్, రౌడీ అన్నయ్య, వారసుడు' వంటి చిత్రాలతో మళ్లీ తెరముందుకు వచ్చే ప్రయతం చేశారు గాని పెద్దగా కొనసాగించలేదు. శోభన్ కూడా చాలా గ్యాప్ తర్వాత 'ఏమండీ ఆవిడ వచ్చింది'తో రీ ఎంట్రీ ఇచ్చారు. ఆ వూపులోనే 'అశ్వమేధం, బలరామకృష్ణులు' వంటి చిత్రాల్లో కనిపించారు. అయితే ఆ అనుభవం అంత సంతృప్తికరంగా లేక శాశ్వతంగా నటనకు దూరంగా వుండిపోయారు. హరనాథ్ కూడా ఈ కోవలోనే అనేక సార్లు చేశారు. ఈ స్థాయిలో లేకున్నా రామకృష్ణ కూడా చాలా విరామం... మళ్లీ ఒకటి రెండు విజయాలు... ఇలా చాలా సార్లు ప్రయత్నం చేశారు.

సుమన్ కొన్ని చిత్రాల్లో హీరోగా బాగా ఆకర్షించిన తర్వాత ఒక కేసులో అరెస్టు కావడం వల్ల పరిశ్రమకు దూరంగా వుండిపోయారు. తిరిగి వచ్చిన తర్వాత కాట్రగడ్డ ప్రసాద్ ఆయనతో వరుసగా 'బందిపోటు' వగైరా మూడు చిత్రాలు తీసి విజయవంతం చేశారు. అయినా సహాయ నటుడిగానే వుండి పోయి రజనీకాంత్ 'శివాజీ'లో విలన్‌గా కొత్త రూపంలో ప్రత్యక్షమైనారు. రాఘవేంద్రరావు ఆయనను దేవుడి పాత్రల్లో బాగా చూపించారు. రాజశేఖర్ కూడా విరామం తర్వాత 'ఎవడైతే నాకేంటి'తో రీ ఎంట్రీ ఇచ్చారు. తమాషా ఏమంటే గతంలో ఈ మాత్రం వ్యవధి తర్వాత వస్తే రీ ఎంట్రీ కింద లెక్కవేసేవారు. ఇప్పుడు బాక్సాఫీసు హీరోలనే వారే రెండు మూడేళ్ళు చిత్రం తీయకుండా వుండిపోతున్నారు.

ఈ పునరాగమన వ్యవహారం హీరోలకే కాదు, నాయికలకూ వుంటుంది. ఉదాహరణకు అందాల తారలుగా మెరిసి మాయమైన వారు తర్వాత అమ్మలుగా, వదినలుగా ప్రత్యక్షమవుతుంటారు. లేదా తామే ప్రధాన పాత్రల్లో వచ్చి పరీక్షించుకుంటారు. సాటిలేని సావిత్రి కూడా 70 దశకంలో అమ్మగా మారిపోయారు. వాణిశ్రీ విరామం తర్వాత కాంతారావు తీసిన 'స్వాతి చినుకులు' చిత్రంతో రీ ఎంట్రీ ఇచ్చారు. తర్వాత అత్త పాత్రల్లో కొన్నిసార్లు కనిపించి మానేశారు. శారద కూడా మొదట హాస్య, విషాద నాయికగా వుండి తర్వాత గ్లామర్ కూడా అందించి ఆ పైన అమ్మ పాత్రలలో మెప్పించి అనేక దశల్లో అలరించారు. భానుమతి చాలా కాలం విరామం తర్వాత చలం తీసిన 'మట్టిలో మాణిక్యం' చిత్రంలో గయ్యాళి పాత్రలో మెప్పించి ఆ తరహాలో మరెన్నో చిత్రాలలో నటించారు. 'ప్రేమ సాగరం' లో యువ ప్రేమికగా ఆకట్టుకున్న నళిని వంటి నాయిక వీడేలో విలనిన్‌గా రీ ఎంట్రీ ఇవ్వగా నగ్మా వంటి గ్లామర్ నాయిక అల్లరి రాముడులో అమ్మగా అగుపించింది. సీత, భానుప్రియ, తాళ్లూరి రామేశ్వరి, ఇలా ఈ జాబితాకు అంతు లేదు. ఆఖరుకు శ్రీదేవి కూడా ఒక టీవీ సీరియల్‌లో నటించి విఫలమైంది. ఇప్పుడు వెండితెరపైనే నటిస్తానంటున్నది.

ఇలాంటి ఉదాహరణలూ, ఉదంతాలూ ఇంకా అనేకం వుండొచ్చు. వాటన్నిటిలోనూ కనిపించే అంశం ఒక్కటే. పునరాగమనంతో పునర్వైభవం వస్తుందన్న పూచీ లేదు. శరవేగంగా నడిచే కాలం అనేక మార్పులను తీసుకొస్తుంది. ఎప్పటికప్పుడు ఆ చిత్రాన్ని, పాత్రనూ, నటులను బట్టి ప్రేక్షక మహాశయులు తీర్పునిస్తారంతే.

★





క్రైమ్ కథ

@ వల

అర్ధరాత్రి మీదగదిలో నిద్రపోతున్న తనూజను ఎవరో చంపి పారిపోయారు. కుటుంబ సభ్యులందరు కిందగదుల్లో పడుకుంటారు. ఒక్క తనూజ మాత్రమే నిద్రపట్టేంతవరకు నెట్‌లో ఏవేవో వెతుకులాటలో ఉంటుంది. ఆమెకు విషయసేకరణ ఎక్కువే. ఎవరు చంపారో చెప్పలేకపోతున్నారు. శత్రువులు లేరు. ఆమె గదిలో విలువైన వస్తువులున్నాయి. వాటి జోలికి పోలేదు. అంటే కేవలం ఆమె ప్రాణాలు తీయాలనే హంతకుడు వచ్చాడు అని తెలుస్తోంది" చెప్పడం ఆపాడు ఓపోలీస్ అధికారి.

"మర్డర్ జరిగి పదిరోజులయిపోయాయి. హంతకుడు ఆచూకి ఏమాత్రం తెలిసిరాలేదు. అయోమయంగాఉంది. చంపబడిన తనూజ ఒక లాయర్. ఆమె మహిళల అన్యాయాలపై కేసులు వాదిస్తుంది. ఆమె నిజాయితీపై నిలబడే తీరుకు ఆమె భర్త వదిలేశాడు. ఒంటరిగా తమ్ముడు ఫ్యామిలీతో కలిసి ఉంటుంది. స్వతంత్ర జీవనంలో ఉందామె" మరో అధికారి తెలిపాడు.

డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ స్వరూప్ ఆలోచనలో పడ్డాడు. అప్పటికే రెండుసార్లు మర్డర్ జరిగిన చోటికి వెళ్లివచ్చాడు. అక్కడ ఎలాంటి క్లూ అందిరాలేదు. అధికార్లు ఎలాగైనా పట్టుకుని తీరాలంటున్నారు. కాన్ఫరెన్సు హాలులోంచి బయటికి వచ్చాడు. నేరుగా తనూజ రూమ్‌కి వెళ్లాడు. అప్పుడు ఆమె తమ్ముడు రాజేంద్ర ఉన్నాడు. మా అక్క మర్డర్ ఇప్పటికి అతీగతీ లేకుండా ఉందేమిటి సార్! ఆమెను కత్తితో పొడిచి చంపేసారు. ఘోర అన్యాయం. ఆమె వలన ఎందరో మహిళలకు న్యాయం జరుగుతోంది. నా అక్కకు మాత్రం న్యాయం జరగడంలేదు" అని ఏడ్చాడు.

"మీ అక్క నెట్‌ను నీవు ఓపెన్ చేయగలవా? అంటే ఆమె ఈమెయిల్లు అన్నీ నాముందు పెట్టగలవా?" అని అడిగాడు.

"హంతకుడిని పట్టుకోవడానికి పనికి వస్తుందంటే చూపగలను. ఆడైరీలో ఐడీ ప్లస్ పాస్‌వర్డు ఉంటాయి చూడండి. అని డైరీ అందించాడు. తనూజకు నిత్యం మెయిల్లు వస్తూనే ఉన్నాయి. అందులో ఒక మెసేజ్ ఆమె చనిపోయిన రాత్రి ఏడింటికి వచ్చింది. దాన్ని ఓపెన్ చేశాడు. రాగిణి పేరుతో రాసుంది.

"తనూజ! నీ తాపత్రయం కేవలం పేరుకోసమే. డబ్బు మనిషి కావు. నీకు నేను లక్షల్లో ఇస్తానన్నా వినడంలేదు. ఈవారంలో నాభర్తను బోను ఎక్కించాలనే ఆశలో ఉన్నావు. ఆయన పేరున్న వ్యక్తి. బోనులో నిలబడి ఊరుపేరులేని నీ క్లయింట్‌తో ఎలా గడిపింది నీవు చెప్పిస్తే ఆయన సమాజంలో ఎలా తిరుగాడతాడు. నా పరిస్థితి ఏమిటి? నేను సమాజంలో పలుకుబడి ఉన్న అధికారిణిగా ఉన్నాను. నీవు ఈకేసు వదిలేయ్. నీవు కోరినది నీచేతిలో పెడతాను. లేకుంటే నీకు ఈరాత్రి చివరి రాత్రి అవుతుంది" అని ఉంది. దాన్ని పదేపదే చదువుకున్నాడు.

స్వరూప్ ఒక బ్యాంకు ఎకౌంట్ నెంబర్ మెయిల్ చేసి పట్టణంలో ఉన్న 12 బ్యాంకుల మేనేజర్లకు ఈనెంబర్‌కు డిపాజిట్ చేసిన వెంటనే ఆ చేసిన వారిని అక్కడ మా మెన్‌కు చూపాలి అని ఫోన్‌లోనే చెప్పాడు. వారు ఓకే అన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒకడు కెనారా బ్యాంకులో వేశాడు. వాడిని చూపించేశాడు మేనేజర్. అక్కడే మారువేషంలో ఉన్నపోలీస్ పట్టుకున్నాడు. క్షణాల్లో పోలీస్ కార్యాలయానికి తీసుకొచ్చారు. అక్కణ్నించి స్వరూప్ తీగలాగేసి డొంక కదిలించేసాడు.

హత్య చేయించింది ఎవరో రాగిణి. ఆమె ఎవరా అని ఆరా తీశాడు. తనూజ వాదించిన మహిళాకేసుల్లో పదివరకు మగాళ్ల మోసానికి బలైనవారివే ఉన్నాయి. కేసులన్నీ దాదాపు పెద్దల వ్యవహారమే. నిందితులుగా ఉన్నవారి కుటుంబ వివరాలు తీయిస్తే అందులో రాగిణి పేరు లేదు. మళ్లీ ఎక్కడి గొంగళి అక్కడే అయ్యింది. వెంటనే నెట్‌లోకి పోయి రాగిణి ఐడికి ఒక మెయిల్ ఇచ్చాడు. పోలీసులకు ఇవ్వాల్సినది ఇచ్చేశావు. కానీ, తనూజను హత్య చేస్తుండగా చూసాను. నాకు ఒకే ఒక లక్ష ఇస్తే గప్‌చుప్ అయిపోతాను. తెలివిగా చేసిన హత్య నాతోనే సాక్ష్యం లేకుండా పోతుంది.

అరగంటలో మెయిల్‌కు రిప్లయ్ వచ్చింది. నీకు బ్యాంకు అకౌంట్ ఉందా వేయించేస్తాను. ఇక్కడితో నీవు ఈబ్లాక్ మెయిల్ ఆపేయాలి. లేకుంటే తనూజను వెతుక్కుంటూ పైలోకాలకు పోతావు. నీవు కోరింది తక్కువే. అందుకే ఇస్తున్నాను.

స్వరూప్ ఒక బ్యాంకు ఎకౌంట్ నెంబర్ మెయిల్ చేసి పట్టణంలో ఉన్న 12 బ్యాంకుల మేనేజర్లకు ఈనెంబర్‌కు డిపాజిట్ చేసిన వెంటనే ఆ చేసిన వారిని అక్కడ మా మెన్‌కు చూపాలి అని ఫోన్‌లోనే చెప్పాడు. వారు ఓకే అన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒకడు కెనారా బ్యాంకులో వేశాడు. వాడిని చూపించేశాడు మేనేజర్. అక్కడే మారువేషంలో ఉన్నపోలీస్ పట్టుకున్నాడు. క్షణాల్లో పోలీస్ కార్యాలయానికి తీసుకొచ్చారు. అక్కణ్నించి స్వరూప్ తీగలాగేసి డొంక కదిలించేసాడు.

బ్యాంకులో డిపాజిట్ చేసినవాడు జైలువార్డర్. అలా చేయమని పంపింది జైలర్ చంద్రిక. వెంటనే ఆమెను రప్పించి ప్రశ్నించారు. ఆమె మొదట కాదన్నా చివరికి ఒప్పుకుంది. తన భర్తకు చాలా వ్యాపారాలున్నాయి. ఆషా అనే అమ్మాయిని వంచించాడు. ఆమె తనూజ ద్వారా కోర్టుకు ఎక్కింది. పెద్ద లాయర్‌ను పెట్టుకున్నా నాభర్త కోర్టుబోను ఎక్కేలా చేసింది తనూజ. నాకు తల తీసినంత పనయ్యింది. అందుకే తనూజకు ఎన్నో ఆశలు కల్పించాను. ఆమె డబ్బుకు లొంగదు. ఆమె చంపితేగాని మా పరువు దక్కదు. మరో జైలర్ సాయంతో కిరాయికి హత్యచేసే ఒక హంతకుడు జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. వాడిని ఈహత్యలో వాడాం. నేనే స్వయంగా హంతకుడిని తీసుకుని ఆరాత్రి తనూజ మేడ చూపాను. వాడు మేడ మీదకు గొట్టం పట్టుకుని ఎక్కేసి క్షణాల్లో కత్తితో పని పూర్తిచేసి వచ్చేసాడు. ఇప్పుడా కేసు ఎవరూ టేకప్ చేయరు. అన్యాయమైన మహిళలకోసం పోరాడేందుకు లాయర్లు ముందుకు రారు. వస్తే మాలాంటోళ్లు కొనేస్తాం. కానీ తనూజను కొనలేకపోయాను" అని విచారంగా తల దించుకుంది.

స్వరూప్ వేసిన ఎత్తుకు జైలర్ చిత్తయిపోయింది.

-యర్నాగుల సుధాకరరావు



రవ్వదోసె

కావలసిన పదార్థాలు

బొంబాయి రవ్వ - 1 కప్పు, మైదా పిండి - అరకప్పు
బియ్యం పిండి - 1 కప్పు, జీలకర్ర - 2 టీస్పూన్లు
పుల్లటి మజ్జిగ - 1 గ్లాసు, పచ్చిమిర్చి - 5
అల్లం - అంగుళం ముక్క, ఉప్పు - సరిపడా, నూనె - చిన్న గిన్నెడు

తయారు చేసే విధానం

ముందుగా బొంబాయి రవ్వ, మైదా పిండి, బియ్యం పిండి జల్లించి పెట్టుకోవాలి. అల్లం, మిర్చి సన్నగా ముక్కలు తరిగి జల్లించుకున్న పిండిలో కలపాలి. ఈ మిశ్రమంలోనే జీలకర్ర, పులిసిన మజ్జిగ పోసి గరిటతో జారుగా కలపాలి. ఈ పిండితో అట్లు పోసుకుంటే పుల్లపుల్లగా బాగుంటాయి. పులుపు ఇష్టం లేనివారు నీళ్లతో కూడా కలిపి అట్లు పోసుకోవచ్చు. కానీ ఇవి చప్పగా వుంటాయి.

ఉగ్గాణి (మరమరాల ఉప్మా)

కావలసిన పదార్థాలు

మరమరాలు - 1 శేరు, పచ్చిమిర్చి - 5
అల్లం - చిన్నముక్క, పచ్చిశనగపప్పు - 2 టేబుల్ స్పూన్లు
ఆవాలు - 1స్పూను, ఉప్పు - సరిపడా
నూనె - 100 గ్రా, మినపప్పు - 2 టేబుల్ స్పూన్లు
కరివేపాకు - 3 రెమ్మలు

తయారు చేసే విధానం

మరమరాలు నీళ్లలో వేసి కలిపి పిండి గిన్నెలో వేసుకోవాలి. అల్లం, పచ్చిమిర్చి ముక్కలు సన్నగా తరిగి పెట్టుకోవాలి. బాండీలో నూనెవేసి కాగాక శనగపప్పు, మినపప్పు, ఆవాలు, కరివేపాకు, మిర్చి, అల్లం ముక్కలు... వేసి వేపాలి. తర్వాత కొద్దిగా నీళ్లు పోసి ఉప్పు వేయాలి. నీళ్లు మరిగాక నానబెట్టిన మరమరాలు వేసి కలదిప్పాలి. కొద్దిగా పసుపు కూడా వేసుకుంటే బావుంటుంది. ఇలాగే అటుకుల ఉప్మా చేసుకోవచ్చు. అయితే దీనికి నీళ్లు కొంచెం ఎక్కువ పడతాయి.

టమాటా బాత్

కావలసిన పదార్థాలు

బియ్యం - 1కిలో, కొబ్బరికాయ - 1
వెల్లుల్లి - 1, ఉల్లిపాయ - 1
దాల్చిన చెక్క - అంగుళం ముక్క, లవంగాలు - 10
నూనె - 1 కప్పు, టమాటాలు - 400 గ్రా
అల్లం - అంగుళం ముక్క, జీలకర్ర - 3 స్పూన్లు
పచ్చిమిర్చి - 10, యాలకులు - 6, ఉప్పు - సరిపడా

తయారు చేసే విధానం

కొబ్బరి పాలు తీసుకోవాలి. ఇవి రెండు లీటర్ల వరకు వుంటే బావుంటుంది. అవసరమైతే నీళ్లు కలుపుకోవాలి. టమాటాలను ముక్కలుగా తరగాలి. అల్లం, వెల్లుల్లి, జీలకర్రను మెత్తగా రుబ్బుకోవాలి. ఉల్లిపాయలు, పచ్చిమిర్చిని ముక్కలుగా తరుక్కోవాలి. బియ్యంను నానబెట్టాలి. పొయ్యి మీద గిన్నె పెట్టి నూనె కాగాక దాల్చిన చెక్క, యాలుకలు, లవంగాలు వేసి వేయించాలి. తర్వాత కోసిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేయించుకోవాలి. అవి ఎర్రగా వేగిన తర్వాత టమాటో ముక్కలు, కొబ్బరి పాలు పోసి బాగా మరగనివ్వాలి. మరుగుతున్నప్పుడు బియ్యం, ఉప్పు వేసి కలపాలి. బియ్యం బాగా వుడికాక దించేయాలి.



మజ్జిగతో అట్టు

కావలసిన పదార్థాలు

బియ్యం పిండి - 2 గ్లాసులు, మైదా పిండి - 1 గ్లాసు
పుల్లటి మజ్జిగ - 2 గ్లాసులు, పచ్చిమిర్చి - 4
అల్లం - అంగుళం ముక్క, ఉప్పు - సరిపడా
జీలకర్ర - 2 స్పూన్లు
నూనె - నేతి గిన్నెడు

తయారు చేసే విధానం

ముందుగా బియ్యం పిండి, మైదా జల్లెడతో జల్లించాలి. అల్లం, పచ్చిమిర్చి సన్నగా ముక్కలు తరిగి ఈ పిండిలో వేసి ఉప్పు, జీలకర్ర కూడా కలపాలి. ఈ మిశ్రమాన్ని మజ్జిగతో జారుగా దోసెల పిండిలా కలపాలి. మజ్జిగ తక్కువైతే నీళ్లు పోసి కలపొచ్చు. ఈ పిండిని పెనం మీద అట్లలా పోసుకోవాలి. ఈ మజ్జిగ అట్లు కారంగా, పుల్లగా వుండి అప్పుడప్పుడు తినడానికి రుచిగా వుంటాయి.



లాహిరి లాహిరిలో వెనిస్

చూద్దామా



'సెయింట్ మార్క్ చర్చ్'



'గోండోలా'

వెనిస్ నగరం ఒక విధంగా చరిత్రకు ప్రతీక. మరో విధంగా భవితవ్యానికి సూచిక. వెనిస్ అటు నేలమీద లేదు, అలాగని నీటిమీదా లేదు. అదో విచిత్రమైన నగరం. అడ్రియాటిక్ సముద్రంలోకి అనేక నదులు ప్రవహించి సంగమించేచోట జన్మించిన ఒకనాటి చిన్ని నగరం నేడో ప్రపంచ ప్రఖ్యాత స్థలం.

వెనిస్‌ను చూడని యూరోపియన్ వుండడేమో! ఒకవేళ ఇప్పుడు చూడకపోయినా ఇక ముందైనా చూస్తారు. రొటీన్ జీవితాల నుంచి విశ్రాంతి తీసుకోవాలని వచ్చేవారు కొందరైతే, వెనిస్ నగర జీవితాన్ని రుచి చూడాలని వచ్చేవారు ఇంకొందరు. ఇక్కడికి వచ్చే సందర్శకుల సంఖ్య లకారాల్లోనే వుంటుందంటారు. వీరిలో కొందరు నగరం అందానికి ఆకర్షణకు ముగ్ధులై అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు కూడా. మిగిలినవారిలో కొందరికి నగర మధ్యలో వుండే 'పియజ్జాశాన్ మార్కో' భవనాన్ని చూసి వెళ్లడం ఇష్టమైతే, ఇంకొందరికి 'సెయింట్ మార్క్ చర్చ్' ముందు నిలబడి రెక్కలు టపటపలాడించే పావురాలకు గింజల్ని తినిపిస్తూ ఫొటోలు తీయించుకోవడం ఇష్టం. డాగ్(డ్యూక్) ప్యాలెస్‌లో గదులెన్ని ఉన్నాయో గమనించడం కోసం కొందరు వస్తారు. ఇవన్నీ ఎందుకు, గ్రాండ్‌కెనాల్‌లో నౌకావిహారం చేయాలనే వస్తారు మరికొందరు. దేని ఆకర్షణ దానిదే. దేని ప్రత్యేకత దానిదే!

లాహిరి లాహిరి లాహిరిలో...

వెనిస్‌నగరంలో కాలెట్టిన మనకు శ్రీనగర్ గుర్తుకు రాక తప్పదు. డాల్ సరస్సులో నౌకా విహారం మనసులో మెదలక మానదు. కాకపోతే డాల్ లేక్‌లో ఆ బుల్లి పడవలను 'షికారా'లంటే వెనిస్ గ్రాండ్ కెనాల్‌లో వాటిని 'గోండోలా'లంటారు. చిన్న సైజు తెప్పల్లాంటివివి. వీటి ముఖభాగం దాదాపు అన్నింటిలోనూ ఒకేలా వుండడం విశేషం. మామూలు రోడ్లమీద టాక్సీలు నడిస్తే, వెనిస్ నగర జల మార్గాల్లో నడిచే టాక్సీలే గోండోలాలు. ఆరుగురు వరకు కూర్చోగల అవకాశం వుండే గోండోలాలో ఇద్దరు కూర్చుంటే ఆ ప్రయాణం చాలా హాయిగా వుంటుంది. దాన్ని నడిపే 'గోండోలియర్' కాకుండా వేరుగా ఇంకో అకార్డియన్ వాద్యగాడు, ఓ పాటగాడు వుంటారు. నెమ్మదిగా అలలమీద తెప్ప కదులుతుంటే సుతిమెత్తగా గాయకుడు ఓ రాగం ఆలపిస్తుంటే సుతారంగా వాద్య సంగీతం వినిపిస్తుంటే నవ్వుల నదిలో పువ్వుల పడవ కదిలినట్లుంటుంది. చీకూచింత ఇంటిదగ్గరే వదిలి జల విహార సుఖాన్ని అనుభవించినట్లూ వుంటుంది. గ్రాండ్ కెనాల్‌లో పడవలు పోతుంటే, వాటి అందాలను కళ్లల్లో నింపుకునేందుకు పైన వంతెనల మీద గుంపులు గుంపులుగా నిలబడేవారు చాలామందే వుంటారు.

ఒకప్పుడు.... వెనిస్‌నగరం రూపుదిద్దుకునే తొలిరోజుల్లో అక్కడ జలమార్గాలంటూ ఏమీ వుండేవి కావు. అన్నీ ఒక క్రమ పద్ధతిలేని జలాశయాల తీరులో వుండేవి. ఇది దాదాపు ఆరో శతాబ్దకాలం నాటి పరిస్థితి. అప్పట్లో క్రిస్టియన్ మతం ఇంకా నిలదొక్కుకునేందుకు శతథా ప్రయత్నిస్తోంది. ఇటలీలో తమపై జరుగుతున్న దాడుల్ని ఎదుర్కోలేక ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పారిపోయి వచ్చిన వేలాదిమంది క్రిస్టియన్లకు 'రివోఆల్టో' (పెద్దదిబ్బ) ఆశ్రయం ఇచ్చింది. దాదాపు అన్ని వైపులా బురదనేలలతో వుండే 'రివోఆల్టో'ను తమ జీవికకు వేదిక చేసుకోవడానికి వాళ్లు తమ శక్తియుక్తులన్నింటినీ ప్రయోగించాల్సి వచ్చింది. చుట్టూవున్న నీళ్లలోంచి చేపల్ని పట్టారు. ఆ చేపల్ని తినేందుకు వచ్చే పక్షులను వలవేసి బంధించారు. ఉప్పు కొయ్యల్లోంచి ఉప్పు తయారు చేశారు. అలా మెల్లగా వ్యాపార వాణిజ్యాలను తమ వృత్తిగా మార్చుకొన్నారు. ముందు మట్టితో, తర్వాత ఇటుకతో, తర్వాత రాళ్లతో ఇళ్లు, చర్చీలు, కోటల నిర్మాణాన్ని జరుపుతూ వచ్చారు. అలా చూస్తే ప్రకృతిమీద వాళ్లు సాగించిన నిరంతర పోరాట ఫలితమే వెనిస్ నగరం!

సర్వం జలం!

చుట్టూ వున్న కాల్వలకు కూడా వాళ్లు అదే సమయంలో ఒక క్రమాకృతినివ్వడం ఆరంభించారు. నీళ్ల మధ్యలో జీవించడానికి సిద్ధమౌతున్న తమకు నీళ్లే జీవిక అవుతాయన్న నిజం వాళ్లెప్పుడో గ్రహించారు. అందుకే చిన్న చిన్న నీటి కాలువలను క్రమ పద్ధతిలో కలుపుతూ, నగరంలో జల మార్గాలు వేసుకున్నారు. గ్రాండ్ కెనాల్‌తో సహా ఏ జలమార్గమూ మూడు మీటర్లకన్నా ఎక్కువ లోతుండకపోవడం విశేషం. ఆమాత్రం లోతు నీళ్లమీద కూడా తేలుతూ సాగేందుకు వాళ్లు గోండోలాలు నిర్మించారు.

వెనిస్‌లో ఒకచోటి నుండి ఇంకోచోటికి వెళ్లేందుకు కూడా అక్కడ 'వేపరెటీ' అనే నీళ్ల బస్సులుంటాయి. గోదావరి నదిలో రాజమండ్రి నుంచి కొవ్వూరుకు గతంలో తిరుగుతూ వచ్చిన లాంచీ సర్వీసుల్లాంటివి ఇవి! వీటిల్లో కొన్ని ఎక్స్‌ప్రెస్ సర్వీసులైతే కొన్ని ఆర్డినరీ. ఇంకొన్ని డబుల్‌డెక్కర్లు. అన్నింటికీ ఛార్జీలు వేరుగా వుంటాయి. అందులోనూ పర్యాటకులైతే ఇంకొంచెం ఎక్కువ ఇచ్చుకోవాల్సి వుంటుంది. వెనిస్ నగరవాసులైతే వారి బస్సుల్లో కొంత రాయితీ వుంటుంది. గోండోలాలు, వేపరెటీలు తిరిగే ఆ జలమార్గాల్లో ట్రాఫిక్ కంట్రోలుకు పోలీసులు వున్నారు. ఆఖరికి ఒక చోట ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా ఉన్నాయి. అందుకే అక్కడ యాక్సిడెంట్లు దాదాపుగా ఉండవు. మన వీధుల్లో కూరగాయల్నీ, ఇతర వస్తువుల్నీ అమ్మే తోపుడు బళ్లలాంటివి కూడా అక్కడక్కడా



వున్నాయి. ఓ తెప్పమీద కూరల్ని అందంగా పేర్చి అమ్మేవాళ్లు కొందరైతే, మరో తెప్పమీద పాలూ, పళ్లూ అమ్మేవారు ఇంకొందరు. వీటిని 'శాండోలీ' లంటారు.

పండుగ సరదాలు

నీళ్లమధ్య నివసించే జనానికి నీళ్లల్లోనే పండగలూ, పబ్బాలూ వుంటాయి. శతాబ్దాల కిందట డ్యూక్స్ ప్రతీ ఏడాది ఒక బంగారు ఉంగరాన్ని అడ్రియాడిక్ సముద్రంలో పడేసేవాడు. సముద్రానికి, వెనిస్ నగరానికి మధ్య 'పెళ్లి జరిగే రోజ'ది. వెనిస్ నగర వాసులైన తమ జీవితం అడ్రియాడిక్ సముద్రం మూడ్స్ మీద, ఆ సముద్రం రక్షణమీద ఎంతగా ఆధారపడి వుందో చెప్పే పండగరోజది. ఇప్పటికీ ఆరోజును వెనిస్‌లో ఉత్సవంగా, ఉత్సాహంగా జరుపుకుంటారు. అలాగే మన హైదరాబాద్‌లో జరుపుకునే బోనాల పండుగ వంటిది వీరికి కూడా ఒకటి వుంది. 1576లో కట్టిన 'చర్చి ఆఫ్ ది రిడీమర్' వరకు తెప్పలన్నీ ఊరేగింపుగా కదులుతాయి. ఆ సాయంత్రం చర్చిలో ప్రార్థనల తర్వాత, రాత్రి తెప్పలమీద విందులు, వినోదాలతో ఆ ఉత్సవం ముగుస్తుంది. మళ్లీ వాళ్లకు పండగొచ్చేది సెప్టెంబర్ నెలలోనే. సెప్టెంబర్ మొదటి ఆదివారం రోజున గ్రాండ్ కెనాల్‌లో ట్రాఫిక్ అంతా బంద్ అవుతుంది. ఆ రోజు అక్కడ 'రెగెట్టా' జరుగుతుంది. సాంప్రదాయకంగా జరిగే పడవ పోటీల దినమది. వందలాది పడవలు కొత్త కొత్త రూపాలు సంతరించుకుని పరుగులు తీస్తాయి. నగరంలోని వారంతా కొత్త యూనిఫారాలు ధరించి పోటీలో పాల్గొంటారు. అనేక వేల మంది కెనాల్ గట్లమీద నిలబడి పోటీపడుతున్న వారిని జేజేలు పలుకుతూ, నినాదాలు చేస్తూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహ ప్రోత్సాహాలనందిస్తుంటారు.

ఫిబ్రవరి నెలలో ఏకంగా పదిహేను రోజులపాటు జరిగే కార్నివాల్ వెనిస్‌కో ప్రత్యేక ఆకర్షణ. పద్దెనిమిదో శతాబ్దంలో దాదాపు ఏడాది పొడవునా సాగుతూ వచ్చిన కార్నివాల్స్‌ను ఆ తర్వాత పూర్తిగా ఆపేశారు. కానీ ఆ తర్వాత మళ్లీ వాటికి ప్రాణ ప్రతిష్ట జరిపారు. ముఖాలకు రంగు రంగుల ముసుగులు వేసుకుని, కేకలు, కేరింతలు, పాటలు, సంగీతాలతో నగరమంతా తిరుగుతారు. ఈ కార్నివాల్‌లో పర్యాటకులు పాల్గొనడం విశేషం. ఆ రోజుల్లో వెనిస్‌ను చూస్తే ఇరవయ్యవ శతాబ్దంలోంచి వెనక్కు నడిచి మళ్లీ పద్దెనిమిదో శతాబ్దం ఆనందాన్నే అనుభవిస్తోందా అనిపిస్తుంది. ఈ ఉత్సవాలన్నీ వెనిస్‌కు ఎందరో పర్యాటకుల్ని రప్పిస్తాయి. ఇవికాక రెండేళ్లకొకసారి అక్కడ పబ్లిక్ గార్డెన్స్‌లో సాహిత్యోత్సవాలు జరుగుతాయి. ఇక విడోలో ప్రతి ఏడాది చలన చిత్రోత్సవమూ వెనిస్‌లో ఓ సంప్రదాయమే అయింది!!

హిమపాతం.....

పండగలూ పబ్బాలూ ఎప్పుడూ వుండవు. ఎంతటి ఆనందమైనా ఏదో ఒక క్షణంలో ముగింపుకు వస్తుందంటారు. వెనిస్‌లో సందడీ అంతే! అక్కడ వేసవి ముగిసిందంటే వర్షాకాలం, శీతాకాలం వెంటవెంటనే వస్తాయి. వర్షాకాలంలో అడ్రియాటిక్ సముద్రం వెనిస్ మీద తనకున్న అభిమానాన్నంతా ఎడతెగని వర్షాలతో కురిపిస్తున్నట్లుంటుంది. ఇక శీతాకాలంలో అయితే చెప్పనే అక్కర్లేదు. వారాల తరబడి అక్కడ హిమపాతమే. ఒక్కోసారి గ్రాండ్ కెనాల్ కూడా గడ్డకట్టుకుపోతుంది. అందుకే వేసవి కాలం అయిపోగానే, గోండోలాలన్నిటినీ విప్పేసి అటకలెక్కించేస్తారు. పర్యాటకులంతా వాళ్ల వాళ్ల దేశాల నుండి మళ్లీ వచ్చేంత వరకు వాటికింకో పని వుండదు. వేసవి కాలంలో అహోరాత్రులు శ్రమించిన వెనిషియన్లకు శీతాకాలంలో ఈశాన్యం నుండి వీచే చలిగాలులు 'బోరా'లనుంచి తప్పించుకునేందుకు ఫైర్ ప్లేస్‌ల ముందు కూర్చోవడమే కాలక్షేపం అవుతోంది. మళ్లీ వేసవి వస్తోందంటే చాలు, రాత్రింబవళ్ల కష్టానికి వాళ్లు సిద్ధమౌతుంటారు.

సుందర స్వప్నం

వెనిస్‌ను చూసినవాళ్లు అక్కడ వున్నంత సేపు మరో ప్రపంచంలో ఉన్నట్లుగానే భావిస్తారు. కానీ వాళ్లు ఒక్క నిమిషం ఆగి ఆలోచిస్తే, ఆ మరో ప్రపంచం ఎంత కాలం నిలుస్తుందన్న ప్రశ్న వారిని కలవర పెట్టకమానదు. అందమైన కల, వయసు అతి కొద్దిసేపే అన్నట్లు వెనిస్ ఓ సుందరస్వప్నంలా కరిగిపోతుందా అనే భయం పలువురిని వేటాతుంది. నగర మధ్యంలోని జలమార్గాలను అప్పుడప్పుడు తవ్వి ఇంకొంచెం లోతుగా చేయడం, అటునుండి అడ్రియాటిక్ సముద్రం అలుకతో నగరంలోకి అలల కోపతాపాల్ని విసిరేయడం వంటి కారణాలవల్ల వెనిస్ నగరం కొంచెం కుంగిపోతోంది. అందరూ కలిసి తలో చెయ్యి వేసి నిలబెట్టుకుంటే తప్ప వెనిస్ నగరం మిగలదన్న సంగతి అందరూ గుర్తించారు. అడ్రియాటిక్ అలలకు 'మొబైల్ బారియార్ల'తో ఆనకట్టలు కట్టాలని ఇటలీ పార్లమెంటు ఒక చట్టం ద్వారా తీర్మానించింది. కానీ అలా చేయడం వల్ల ఉప్పునీరు, మంచినీళ్ల మధ్య ఉండే సమతలం చెడిపోయి, ప్రకృతి ఆగ్రహం వెనిస్‌మీద మరింత అవుతుందా అని సందేహించేవారూ ఉన్నారు. దీనికి తోడు అక్కడ జనాభా అధికమై భూభారం పెరుగుతోందని నిపుణులు గోలపెడుతున్నారు. కానీ ఒక్కసారి కనుక వెనిస్ అలల అడుగుల్లోకి జారిపోతే, మళ్లీ ఈ భూగోళం మీద అంతటి అందాల నగరం రూపు దిద్దుకోవడం మాత్రం కల్ల! అందుకే వెనిస్‌ను రక్షించుకునేందుకు అంతర్జాతీయ కృషి ఆరంభమైంది. అది సఫలీకృతమైతే వెనిస్ ఓ కలలాగ కాక, ఓ వాస్తవంగా మన కళ్లముందు కలకాలం కదలాడుతుంటుంది. ★

సాహిత్యోత్సవాలలో భాగంగా...



సముద్రం మధ్యలో వెనిస్ నగరం



పడవ పోటీలు



దమ్మారో... మహమ్మారో...

మాదక ద్రవ్యాల మత్తు తాజాగా మరోసారి వార్తల్లోకొచ్చింది. పత్రికల్లో ప్రధాన కథనాల రూపుదాల్చింది. టీవీల్లో బ్రేకింగ్ న్యూస్ అవతారమెత్తింది. సినీ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు, వారి పిల్లలు ఈ మత్తు ప్రపంచంలో ప్రధాన పాత్రధారులు, సూత్రధారులంటే ఆశ్చర్యమే! మన మనసులు కోరుకుంటున్నట్టు ఇదంతా అవాస్తవమైతే బానేవుంటుంది. కానీ వాస్తవమని ప్రసార సాధనాలు ఘోషిస్తున్నాయే!! సినీ హీరోలు, హీరోయిన్లు, నిర్మాతలను మొదలుకొని చిన్నా చితకా పాత్రలు చేసుకునే వారి వరకు మత్తులో పడి కొట్టుకుపోతున్నారన్న వాస్తవాలను జీర్ణించుకోవడం కూసింత కష్టమే. నిన్న మొన్నటి దాకా బాలీవుడ్‌కే పరిమితమైందనుకున్న మాదకద్రవ్యాల మహమ్మారి ఇవాళ టాలీవుడ్‌నూ కమ్మేసింది. రోల్ మోడళ్లుగా నిలవాల్సిన యువత ఇలా మత్తులో జోగుతోందంటే ఆశ్చర్యం...అసహ్యం...అసహనం...జాలి. ఉరకలేసే ఉత్సాహంతో, ఉత్తేజంతో నూతన ఆవిష్కరణలు చేయాల్సిన యువత... సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాల్సిన యువత మత్తులో నాలుగు గోడల మధ్య బందీ అవుతోందనే బాధ. ఎన్నో అనర్థాలకు, అనారోగ్యాలకు కారణమౌతున్న మత్తు పదార్థాలను అందించేవారంటే రోత. ఈ భావాలకు, బాధలకు అక్షరాలు అద్దితే ....

కె.అంజన

అప్పుడెప్పుడో 'మాదకద్రవ్యాలు వికటించి ఆసుపత్రిలో అలమటిస్తున్న రాహుల్ మహాజన్' అన్న వార్త చూచి విస్తుపోయాం. ఓ ప్రముఖ రాజకీయ నాయకుడి సుపుత్రుడే ఇలానా అని ఆశ్చర్యపడ్డాం. బాలీవుడ్ హీరో ఫర్దీన్‌ఖాన్ నిషేధిత మాదక ద్రవ్యం కొకైన్ వాడుతుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. 'ఆ.. చిక్కినవాడు బాలీవుడ్ హీరో. మన తెలుగు కథానాయకులలా చేయరు' అనుకున్నాం. మరి ఇప్పుడో! రాజకీయ నాయకులు, క్రీడాకారుల పిల్లలే కాదు...ప్రముఖ తెలుగు తారలు, మోడళ్లు, ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఆ జాబితాలో చేరిపోయారు. చీకటి పడిందంటే చాలు. పబ్బులు, క్లబ్బులు, 'రెస్టారెంట్ల' వైపు వారి ఖరీదైన కార్లు పరుగులు తీస్తాయి (కార్లలో వచ్చినవారికి మాత్రమే లోనికి అనుమతి). రాజధానిలో నలభైకి పైగా పబ్బులుంటే... ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్‌లోని పబ్బులు వీరికి అడ్డాలు. అక్కడ వారికోసం ద్వారాలు ఎప్పుడూ తెరుచుకునే వుంటాయి. నీలం, ఎరుపు రంగులు కలిసిన తక్కువ మోతాదు కాంతి...పెద్ద పెద్ద టేబుళ్ల వెనక ర్యాక్‌లలో సర్దిన వైన్ బాటిళ్లు ...సన్నటి స్వరంలో పాశ్చాత్య సంగీతం.. రాత్రి పదకొండు గంటలు దాటాక మనసునే మాయం చేసే మత్తు చుక్కలు చుక్కలుగా వారికి అందుతుంది. దాన్ని వారు ఎంతో అపురూపంగా నాలుకమీద వేసుకుంటారు. కాసేపటికే తనువు ఇక్కడ వున్నా మనసు ఎక్కడికో వెళ్లిపోతుంది. ఇంక వారిది అదో లోకం అనేకంటే అదే లోకం. అయితే కొకైన్, బ్రౌన్ సుగర్ వంటి మత్తు పదార్థాలను ఎవరికి పడితే వారికి ఇవ్వరు. తమ దగ్గరకు వచ్చే రెగ్యులర్ కస్టమర్లకే ఆ సదవకాశం. పైగా కొత్తవారికి ఈ చుక్క అందాలంటే పాత కస్టమర్ ఒకరు సిఫారసు చేయాలి (బ్యాంక్‌లో కొత్తగా అకౌంట్ తీయాలంటే వెంటనే ఇచ్చేయరుకదా. పాత కస్టమర్ ఒకరు వీరిని రికమెండ్ చేయాలి. ఆ టైపులో అనుకోవచ్చు). వీటిని ఒక్కసారి వాడారో! జీవితాంతం వాటికి బానిసలైపోవడం ఖాయం. ఒకసారి అలవాటు పడితే పరువు ప్రతిష్టలు, వ్యక్తిత్వం, డబ్బు మంట కలిసిపోవడమే కాక ఆరోగ్యం కూడా నాశనమైపోతుంది. అందుకే వీటిమీద నిషేధం వుంది. ఇన్ని విషయాలు తెల్సినా .... అధికారం, హోదా, పలుకుబడితో ఎంపిక చేసిన కస్టమర్లకు మాత్రమే మత్తుమందును అందిస్తారు.

పేరేదైనా...ప్రాణాంతకమే

కొకైన్, హెరాయిన్, మరిజువానా, హషీష్... పేరేదైనా కావచ్చు. మొదట ఒక్క చుక్కతోనే ఆరంభమౌతుంది. అయితే తర్వాత చుక్క చుక్కగా నరనరాల్లోకి చొచ్చుకుపోయి రక్తాన్ని పీల్చేస్తుంది. మతి పోగొడుతుంది. చివరికి ప్రాణాలనే బలి తీసుకుంటుంది. ప్రాణం తీయడానికి, తీసుకోవడానికి మాత్రమే ఉపయోగించే విష పదార్థాలివి. అయినా కొంటున్నారు. తింటున్నారు. తినిపిస్తున్నారు.

కొకైన్: అత్యంత ఖరీదైన మాదక పదార్థం. స్టఫ్, కోకి, ఫ్లాకీ, స్నో, కోకా, సోడా దీని మారు పేర్లు. ప్రపంచవ్యాప్తంగా కొకైన్‌గ్రస్తులున్నారు. ఈ తెల్లటి పొడిని 'నస్యం' వలే ముక్కుతో పీల్చుకుంటారు. 'ఇంజక్షన్' ద్వారా శ్వేతగరళాన్ని శరీరంలోకీ ఎక్కించుకుంటారు. వైన్‌లో కలిపి (స్పైకింగ్) తీసుకుంటారు (మోతాదు ఎక్కువైతే శ్వాస, చర్మ వ్యాధులు తప్పవు. కోమాలోకి వెళ్లి

మరణించవచ్చు).

హెరాయిన్: దీన్నే బ్రౌన్ షుగర్ అని కూడా పిలుస్తుంటారు. ఒక రకమైన గంజాయి మొక్క నుంచి తీసిన రసాలకు, మరిన్ని భయానక రసాయనాలు చేర్చి తయారుచేస్తారు. కరగబెట్టి ఇంజెక్షన్ చేసుకుని, ముక్కుతో పీల్చడం (నోజింగ్), సిగరెట్‌లో నింపుకొని సేవిస్తారు. మోతాదు ఎక్కువైతే శ్వాస, చర్మ వ్యాధులు తప్పవు. కోమా లోకి అటు నుంచి పైలోకానికి చేరుకుంటారు. బ్లాక్ ట్రా, చివా, నెగ్రా, హార్స్ దీని ముద్దు పేర్లు.

గంజాయి, చరస్: దీన్ని 'ఓ మాల్' అనీ అంటారు. ఆ ఆకులను సిగరెట్‌లో నింపుకొని కాలుస్తారు. చెట్టు నుంచి కారే బంక నుంచి చరస్ తయారౌతుంది. దీన్ని నేరుగా, సిగరెట్ ద్వారా సేవిస్తారు. ఊపిరితిత్తులు, మెదడు, నాడీ వ్యవస్థపై ప్రభావం వుంటుంది.

మరిజువానా, ఎల్ఎస్‌డి వంటివి మహా మాదక ద్రవ్యాలు. కొకైన్, హెరాయిన్ ఖరీదు ఎక్కువ. అందుకే అంత ఖరీదు పెట్టకుండానే అంత కిక్కు పొందడానికి అన్ని రకాల మాదకద్రవ్యాలను కలిపి (కాక్‌టెయిల్) ఘరానా క్లబ్బుల్లో సేవిస్తుంటారు.

వీటిలో కొన్నిటిని చాక్లెట్లలో పెట్టి తీసుకుంటుంటారు. అది వాడాక గాలిలో తేలియాడుతున్నట్టు, జలగలు మైండ్‌లోకి దూరినట్టు అన్పిస్తుంది. 24 గంటలపాటు ఆ ప్రభావంలో వుండిపోతారు. ఇహలోకంతో సంబంధంలేదు. ఇవి అందకపోతే దేనికైనా తెగిస్తారు. తమను తాము గాయపరచుకోవడమేగాక ఇతరుల మీదా దాడి చేస్తారు. చైన్ స్నాచింగ్, హత్యలు, అత్యాచారాలు...దేనికైనా వెనుకాడరు. పైగా ఆ మత్తులో వున్నప్పుడు తమ మీద అత్యాచారం జరిగినా చెప్పలేని స్థితిలో వుంటారు.

వైట్నర్: ఇది చాలా చవగ్గా, సులభంగా లభ్యమౌతోంది. దాంతో చెత్త ఏరుకునే పిల్లలు, వీధి బాలలు, విద్యార్థులు దీనికి బానిసలౌతున్నారు. ఒక గుడ్డ ముక్క తీసుకొని దాని మీద వైట్నర్ పోసి ముక్కుతో పీల్చుకుంటారు. భయంకరమైన మత్తు ఇస్తుంది. ఓల్డ్ సిటీ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ దగ్గర, పుట్‌పాత్‌ల మీద దీనికి బానిసలైన పిల్లలెందరో కన్పిస్తారు. అస్తిపంజరాల్లా కాగితాల గోతాలు భుజానేసుకుని తిరుగుతుంటారు. వైట్నర్‌ను సుదీర్ఘకాలం తీసుకున్న పిల్లల్లో జ్ఞాపకశక్తి తక్కువగా వుంటుంది. ఏదీ గుర్తుండదు. లక్ష్యం లేకుండా అటూ ఇటూ తిరగాడుతుంటారు. ఇదేకాదు! అనస్తీషియా, పెట్రోల్‌ను కూడా ఇలాగే పీల్చుతుంటారు.

రోగాలకు కేరాఫ్ అడ్రస్

భయంకర రోగాలకు, అకాల మృత్యువుకు అందమైన మారుపేర్లు మాదకాలు...డ్రగ్స్. మొదట గంజాయి, ఆ తర్వాత చరస్, క్రమంగా కొకైన్...కు అలవాటు పడుతున్నారు. వీటిని వాడడం వల్ల ముఖ్యంగా మెదడు, నాడీ మండలంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. హెరాయిన్, ఓపియమ్, బార్బిట్యూరేట్స్, ట్రాంక్విలైజర్స్, కెనబిస్ వాడడం వల్ల కాసేపు ఎంతో సంతోషంగా వున్నట్టున్నా మెల్లగా ఇవి మెదడుపై ప్రభావం చూపిస్తాయి. మతి తప్పినా ఆశ్చర్యంలేదు. ఆంపిటమైన్, కొకైన్ వాడడం వల్ల శరీరం అలసిపోదు. కానీ శరీరంలోని కణాలు క్రమంగా పనిచేయకుండా పోతాయి. ఎల్.ఎస్.డి, ఎక్‌స్టెసీ లాంటివి వాడడం వల్ల మతిస్థిమితం కోల్పోతారు. ఊహాలోకాల్లో విహరిస్తారు. బ్రౌన్ షుగర్, కొకైన్స్ తీసుకోవడం వల్ల ముక్కు లోపలి భాగాలు పూర్తిగా చెడిపోతాయి. వాసనలను గుర్తించలేరు. ఒకవేళ ఎటువంటి వాసన లేకపోయినా వాసన వస్తున్నట్టు భావిస్తుంటారు. క్రమంగా పిచ్చివారిగా తయారౌతారు. మార్ఫిన్, బెటరిన్, పోర్ట్‌విన్, కెలవిన్ వాడడం వల్ల శరీరంలోని కండరాలు ఇన్‌ఫెక్షన్‌కు గురై ఎముకలు క్రమంగా క్షీణిస్తాయి. రక్తం తగ్గిపోతుంది. మాదక ద్రవ్యాలు వాడే సందర్భంలో ఒకరు వాడిన సూదులు మరొకరు వాడడం వల్ల ఎయిడ్స్ వ్యాపించే ప్రమాదముంది. హుక్కా, గంజాయి, వైట్నర్ వంటివి వాడడం వల్ల ఊపిరితిత్తులపై ప్రభావం తీవ్రంగా వుంటుంది. లైంగిక సామర్థ్యం పెరుగుతుందన్న భ్రమలోపడి మాదకాలకు మరిగిన యువత నిండా పాతికేళ్లు కూడా నిండకుండానే 'దాంపత్య జీవనానికి' పనికి రాకుండా పోతున్నారు. విచిత్ర వ్యాధులతో వృద్ధులైపోతున్నారు.

అయినా... డోంట్ కేర్!

ఆ మాదక పదార్థం పేరు ఏదైనా కావచ్చు. ఇవన్నీ విచిత్రమైన మత్తుని, అనుభూతిని కలిగిస్తాయి. మాదకం మరిగినవాడు తను మరో లోకంలో ...సుఖ లోకంలో...విహరిస్తున్నట్టు భావించుకుంటాడు. వీటికి అలవాటు పడ్డవాళ్లు మళ్లీ మళ్లీ తింటూనే వుంటారు. చివరికి అకాల మరణానికి గురౌతారు. సంపన్నుల పిల్లలు తెలీని నూతన సుఖానుభూతి కోసం వాటిని తీసుకుంటున్నారు. బాధలు, లోపాలు మరిచిపోవాలని కొందరు వాడుతున్నారు. కారణమేదైనా రెండు రకాల వాళ్లూ మాదకాలకు బానిసలైపోతున్నారు. పార్టీలు, నైట్ క్లబ్బుల్లో డాన్స్ వేయడానికి, తనలో లేని విషయాల్ని వున్నట్టు ఊహించుకోడానికి, తమకు ఇష్టమైన వారిని కలిసి మాట్లాడుతున్నట్టు తెలీని లోకాల్లో తేలిపోడానికి, విశృంఖల శృంగారాన్ని నెరపడానికి... మాదకాలను వాడుతున్నారు.

దేశీయ...విదేశీ

ఇప్పుడే కాదు ఎప్పటి నుంచో మన దేశం మాదక ద్రవ్యాలకు ఒక పెద్ద అంతర్జాతీయ అడ్డాగా వుంది. నైజీరియా, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వచ్చిపడుతున్న అక్రమ ప్రవేశకులు అదుపు లేకుండా మన దేశంలో డ్రగ్స్‌ను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కొకైన్‌ను





'మత్తు' నుంచి బయటపడొచ్చు

యువత కావచ్చు. పెద్దలు కావచ్చు. ఉత్సాహం, ఉత్తేజం కోసం మాదక ద్రవ్యాలు తీసుకుంటారు. ఇవి ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి. ఆనందంగానీ, బాధగానీ ఎక్కువచేస్తాయి. వున్న స్థితిని ఎక్కువ చేస్తాయి. మెల్లగా ఆ అనుభూతిని పొందడానికి అలవాటుపడతారు. ఈ అలవాట్లు 30 శాతం వంశపారంపర్యంగా కూడా వుండొచ్చు. చుట్టూ వున్న వాతావరణంలోంచి 70 శాతం అలవాటౌతుంది. టీనేజ్‌లో స్నేహితులు కంపెనీకోసం 'ఒక సారేగా. తీసుకో' అంటే తీసుకుంటారు. వ్యక్తిగతంగా ఒత్తిడికి లోనైనప్పుడు దానివైపు మొగ్గుచూపుతారు. బాధ, ఆర్థికసమస్యలు, ఉద్యోగ సమస్య వచ్చినప్పుడు వాటి నుంచి బయటపడడానికి, దూరంగా వుండడం కోసం మళ్లీ మొదలెడతారు. జీవితంలో వుండే లోటుపాట్ల మూలంగా దాన్ని మళ్లీ ఆశ్రయిస్తారు. రెండవసారి మొదలెట్టారూ అంటే రెగ్యులర్‌గా తీసుకుంటారు. కొంతకాలానికి మెదడు ఆ మత్తుకు అలవాటు పడుతుంది. ఆ సమయానికి అది అందకపోతే ఒణుకు, దడ, కంగారు, చిరాకు, చెమటలు, విపరీతమైన ఆకలి/ఆకలి లేకపోవడం... వంటి రకరకాల లక్షణాలు కనపబడతాయి. దానికి అతీతంగా వుండాలంటే శారీరకంగా, మానసికంగా (ఆందోళన, కంగారు, భయం, అసహనం, వణుకు) మార్పులు కనిపిస్తాయి. వాటిని ఎక్కువసేపు తట్టుకోలేక మళ్లీ తీసుకుంటారు. అది లేకుండా శరీరం వుండలేరు. వాటినుంచి బయటపడలేక విషవలయంగా మారిపోతుంది. వాటిని మానాలని వున్నా మానలేరు. సైకియాట్రిస్టు/సైకాలజిస్టు, ఇతరుల సాయంతో మానగలరు. సైకియాట్రిస్టు కనీసం 21 రోజులపాటు ఆసుపత్రిలో వుంచి చికిత్స చేస్తారు. డ్రగ్స్ మానేసిన వారంపదిరోజుల తర్వాత కూడా ఏ సైడెఫెక్టులు రాకపోతే మానేయొచ్చు. తర్వాత కూడా మాదకాలను తీసుకోవాలనిపిస్తే సైకాలజిస్టు సాయం తీసుకోవాలి.

హిప్నో కమలాకర్, సైకియాట్రిస్టు.

ఒకప్పుడు విమానాల ద్వారా తరలించేవారు. విమానాశ్రయాల్లో నిఘా పెరగడంతో సముద్ర మార్గం ఎంచుకున్నారు. దక్షిణ అమెరికా నుంచి హాంకాంగ్ ద్వారా భారత్‌కు వచ్చి చేరుతోంది. రవాణాకు పలు మార్గాలున్నాయి. తాజాగా పుస్తక రవాణా పెరిగింది. తెల్లటి పొడిలా వుండే కొకైన్‌ను బౌండ్ పుస్తకాల పేజీలకు పూతగా పూస్తారు. అలా ఒక్కో పుస్తకానికి 200 గ్రాముల దాకా పూస్తారు. వాటిని పార్సిల్ చేసి, ఇతరత్రా మార్గాల్లో షిప్పుల్లో చేరుస్తారు. ఇక్కడ ఆ పొడిని టిష్యూ పేపర్లపై దులిపి ప్యాక్ చేసి అమ్ముకుంటారు. గంజాయి ఉత్పత్తులు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్ నుంచి వస్తున్నాయి. వరంగల్, మెదక్, జహీరాబాద్, శ్రీకాకుళం, విజయనగరం, ఆదిలాబాద్‌ల నుంచి కూడా సరఫరా అవుతోంది. హిమాచల్‌లో పండే గంజాయితో పాటు అక్కడ తయారయ్యే చరస్, హషీష్ ఆయిల్‌కు మన రాజధాని నగరంలో మాంచి డిమాండ్ వుంది.

టెర్రరిస్టులు...మాఫియా

మాదక ద్రవ్యాల వ్యాపారాన్ని టెర్రరిస్టులు, మాఫియా చెట్టపట్టాల్ వేసుకొని చేస్తున్నాయి. మన దేశంలోనే కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఈ ధోరణి వుంది. 1993లో ముంబయి నగరంలో బాంబుపేలుళ్లకు పాల్పడి 260 మంది ప్రాణాలను బలితీసుకున్న దావూద్ ఇబ్రహీం. కొన్ని సంవత్సరాలుగా ఈ వ్యాపారంలో అతను కొన్ని వేల కోట్ల రూపాయలు గడించినట్టు అమెరికా ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది. మాదక వ్యాపారులు టెర్రరిస్టులకు సాయం చేస్తారు. ప్రతిగా వారు వీరి వ్యాపారానికి అండగా వుంటారు. మాదకద్రవ్యాల ఉచ్చులో పడినవారు బయటికిరాలేక మెల్లగా సంఘవ్యతిరేక శక్తుల వలలో చిక్కుకుంటారు. వారు చెప్పినట్టు ఆడుతుంటారు.

ముంబై, ఢిల్లీ, ఛండీగఢ్‌తో పాటు గోవాలోనూ మాదక పదార్థాల సరఫరా ప్రధాన డీలర్లున్నారు. వీరికి దేశవ్యాప్త నెట్‌వర్క్ వుంది. ఇందులో నైజీరియన్లదే కీలకపాత్ర. వీరితోపాటు ఉగాండా, దక్షిణాఫ్రికా వంటి ఆఫ్రికా దేశాల వారిని నకిలీ వీసాలపై భారత్ రప్పించి పాస్‌పోర్టులు అట్టిపెట్టుకొని డ్రగ్ వ్యాపారం చేయిస్తారు. గడిచిన 40 రోజుల్లో పట్టుబడిన మాదక ద్రవ్య విక్రేతలు... పాట్రిక్, డొనాల్డ, ఒకాచో, క్లైమంట్...! వీరంతా నైజీరియా ఆ పరిసర దేశాలకు చెందినవారే. వీరంతా చదువుకోసమో...ఉపాధికోసమో హైదరాబాద్ వంటి మహానగరాలకు చేరుకుంటున్నారు. విలాసాలకు మరిగిన వారు తమకు వచ్చే ఉపకార వేతనాలతో సరిపుచ్చుకోలేక డబ్బు సంపాదనకు అడ్డదోవలు తొక్కుతున్నారు. వీసా గడువు ముగిసినా ఇక్కడే వుంటూ మాదకద్రవ్యాల వ్యాపారంలో పావుల్లా ఉపయోగపడుతున్నారు. ప్రస్తుతం 120 దేశాలకు చెందిన 3000 మంది విదేశీయులు రాజధానిలో వున్నారు. వీరిలో 20 శాతం మంది డ్రగ్స్, ఇతర నేర ప్రపంచంతో సంబంధం కలిగివున్నారని పోలీసు అధికారులే చెప్తున్నారు.

ఈజీ మనీ కోసం

నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించడం, వాడడం నేరమన్న విషయం అందరికీ తెలుసు. అయినప్పటికీ ఈ వ్యాపారం మూడు హెరాయిన్ పొట్లాలు...ఆరు కొకైన్ ప్యాకెట్లుగా వర్ధిల్లుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఏటా రు.50 వేల కోట్ల మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం సాగుతోందని ఐక్యరాజ్య సమితి

చెప్తోంది. మన దేశంలో ఏటా రు.3 వేల కోట్ల దాకా ఈ వ్యాపారం సాగుతోంది. ఒక్క మన హైదరాబాద్‌లో అయితే 500 కోట్ల రూపాయల వ్యాపారం నడుస్తోంది. ఇది ఎలా సాధ్యమౌతోందంటే... ఈజీ మనీ కోసమే ఈ వక్రమార్గాలన్నీ. కష్టపడకుండా డబ్బుల వర్షం కురవాలి. విలాసవంతంగా జీవించాలి. కార్లలో తిరగాలి. పెద్ద పెద్ద భవంతుల్లో వుండాలి. బార్లు, పబ్బుల్లో చిందులేయాలి. వీకెండ్ పార్టీల్లో జల్సా చేయాలి. నీళ్లలాగా డబ్బు ఖర్చు చేయాలి. అందుకు ఇదో మార్గం. పైగా సినిమాలు తీసి నష్టపోయినవారు, ఒకప్పుడు తారాపథంలో వెలిగిపోయి ప్రస్తుతం ఖాళీగా వున్న స్టార్లు, నష్టాలు చవిచూసిన రియల్ ఎస్టేట్, ఔషధ కంపెనీలు... ఇతరత్రా రంగాలకు చెందిన పెద్దలు ఈ వ్యాపారం వైపు మొగ్గు చూపుతుంటారు. వీరికి యువతే టార్గెట్. యూనివర్సిటీ క్యాంపస్‌లు కూడా వీరికి బిజినెస్ కేంద్రాలే. ఫలితంగా ఒక తరాన్ని కోల్పోయే ప్రమాదం వుంది.

తల్లిదండ్రులే గుర్తించాలి

ఇలా మాదకాలకు బానిసలైన పిల్లలు ఎక్కడైనా వుండొచ్చు. ఎదురింట్లో, పక్కింట్లో, నాలుగు వీధుల అవతలో, సొంత ఇంట్లోనో... ఎక్కడైనా! ఏ పిల్లలు ఏ ఘనకార్యాలు చేస్తున్నారో పెద్దలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటుండాలి. వారి ప్రవర్తనలో ఏమాత్రం మార్పు వచ్చినా గుర్తించగలగాలి. స్కూలు, కాలేజీకి తరచూ డుమ్మాలు కొడుతున్నా, ఒంటరిగా వుండడానికే ఇష్టపడుతున్నా అప్రమత్తం కావాలి. వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. సరిదిద్దుకోవాలి. ఇలా చేయాలంటే ఇంట్లో పిల్లలను ఎప్పటికప్పుడు పరిశీలించే పెద్దవాళ్లుండాలి. ఇదివరలో సమిష్టి కుటుంబాలుండేవి. అన్ని విషయాలు ఒకరికొకరు చెప్పుకోడానికి, సలహాలు తీసుకోడానికి వీలుండేది. తప్పటడుగులు వేస్తుంటే సరిదిద్దే వెసులుబాటుండేది. ఇప్పుడో అవి లేవు. ఎక్కడ చూచినా చిన్నకుటుంబాలే. పైగా హాస్టళ్లు. అమ్మానాన్నల నియంత్రణ కూడా తక్కువగా వుంటోంది. కుటుంబ సంబంధాలకు దూరంగా వుండడం కూడా కారణం. స్నేహితులతో ఎక్కువగా వుంటున్నప్పుడు పిల్లల స్నేహితులు, వారి తల్లిదండ్రుల వివరాలు దగ్గర పెట్టుకోవడం అవసరం. స్నేహితుల మీద కూడా నిఘా వుండాలి. ఏదైనా ఒక సందర్భాన్ని పురస్కరించుకొని స్నేహితులకు ఇంట్లోనే భోజనాల ఏర్పాటు చేయడం వల్ల వారి గురించి తెలుస్తుంది. ఫ్రెండ్స్ కుటుంబాలతో సన్నిహితంగా వుండి పిల్లల వివరాలు తెల్సుకోవాలి. అవగాహన ఏర్పాటు చేసుకోవాలి. అయితే తల్లిదండ్రుల ఉద్యోగాల మూలంగా అది కుదరడం లేదు. ఒకవేళ పిల్లలు మత్తుమందులకు బానిసలైతే మొదట గుర్తించగలిగేది అమ్మానాన్నలే.

డ్రగ్ మార్కెట్ రేట్లు

గంజాయి: రూ.4 వేల నుంచి 5 వేలు (కేజీ)
చరస్: రూ.60 వేల నుంచి లక్ష (కేజీ)
హషీష్ ఆయిల్: రూ.80 వేల నుంచి 1.2 లక్షలు (కేజీ)
భంగు: రూ.50 నుంచి 70 (ఒక్కో టాబ్లెట్)
కొకైన్: రూ.5 వేల నుంచి 10 వేలు (గ్రాము)
బ్రౌన్ షుగర్: రూ.12 వేల నుంచి 15 వేలు (గ్రాము)
హెరాయిన్: రూ.11 వేల నుంచి 18 వేలు (గ్రాము)

డ్రగ్స్ తీసుకునేవారిలో అశాంతి వుంటుంది. తింటే అతిగా తినడం, లేకపోతే ఆకలి లేకపోవడం, షార్ట్ టెంపర్, విసుగు కన్పిస్తుంది. ఇది పెద్దలు గమనిస్తే ఎందుకిలా చేస్తున్నారనేది తెలుసుకోగలరు. వాటి స్థాయి పెరిగిపోతే ఉన్మాదానికి కూడా గురవుతారు. అంటే పిల్లల పట్ల తల్లిదండ్రుల అబ్జర్వేషన్ వుండాలి. పెద్దలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సమాజం సాయంతో ఈ మత్తు నుంచి బయటపడవేసే కేంద్రాలున్నాయి. అక్కడ చికిత్స తీసుకుంటే సాధారణ జీవితాన్ని గడపొచ్చు. గతంలో మాదక ద్రవ్యాల బారిన పడి తమ జీవన విధానాన్ని మార్చుకున్న వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి.

రాజకీయ చిత్తశుద్ధి ఏదీ!

ఒకప్పుడు హైదరాబాద్ నగరంలో ముషాయిరాల ముచ్చట్లు వినిపించేవి. రవీంద్రభారతిలో సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలు, అసెంబ్లీలో వాడి వేడి చర్చలు గుర్తొచ్చేవి. ఇప్పుడు మహా నగరంలో పౌర సమాజం పాత్ర తగ్గిపోయింది. ఇంత జరుగుతున్నా... ఇందరు మత్తు పదార్థాలకు బానిసలౌతున్నా... సమస్త సమాచారం తెలిసినా పోలీసులు, రాజకీయ నాయకులు చూస్తుంటారంతే. పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణమే అంత. లాభాలే పరమావధి. లాభాలు వస్తాయంటే ఎంతటి నీచమైన పని చేయడానికైనా వెనుకాడదు. అందులో భాగమే ఈ మాదకాల వ్యాపారం. చైనా, వియత్నాం, క్యూబా వంటి సోషలిస్టు దేశాల్లో ఈ ధోరణి కానరాదు. తేడా అంతా వ్యవస్థలో, ప్రభుత్వాల్లోనే. ప్రభుత్వాలు, నేతలు ఇప్పటికైనా కళ్లు తెరచి మాదక ద్రవ్యాల మహమ్మారికి దేశంలో స్థానం లేకుండా చేయాలి. ★



కథ

అద్దె బతుకులు

-పొత్తూరి సుబ్బారావు



ఇన్నాళ్లూ ఎంతో ఆనందమయంగా జీవిస్తున్న శంకరయ్య కుటుంబం ఇప్పుడు శోకమయమయింది. "తనకేదో నష్టపరిహారమిస్తారట, కొడుక్కి ఉద్యోగమిస్తారట. ఎందుకీ పరిహారాలూ? ఉద్యోగాలూ? అయినా తను పంటలు పండించి సస్యశ్యామలం చేసిన భూమిలో కొడుక్కి ఉద్యోగమా? మళ్లీ తన కొడుకుది అద్దెబతుకా? ఏమిటిదంతా?" అని ప్రకాష్ చేతులు పట్టుకుని విలపిస్తున్న తండ్రిని ఓదారుస్తూ "నాన్నా నువ్వేం బాధపడకు. అద్దె బతుకులు మనవి కాదు. మన పొలాన్ని కాజేసే ఫ్యాక్టరీ పెట్టుకోబోతున్న వాళ్లవి నిజంగా అద్దె బతుకులే" అన్నాడు. ఇంతలో స్నేహితుడు విక్రమ్ తన పెళ్లి శుభలేక పట్టుకొచ్చి అవాక్కయి అలాగే నిలబడ్డాడు. అప్పుడే అక్కడకు వచ్చిన తహసీల్దారు రమణారావు 'శంకరయ్యా బాధ పడకు, ఇక్కడ ఎలక్ట్రిక్ పరికరాల పరిశ్రమ స్థాపించడానికి ప్రభుత్వం భూమినిచ్చేది ఎవరో ఎన్.ఆర్.ఐకి అనుకున్నా

బాబూ!

ఎలాగున్నావురా అక్కడ. నీ ఉత్తరం అంది చాలా రోజులయింది. చదువుకునేటప్పుడు. వారానికో ఉత్తరం రాసేవాడివి. ఏమయింది బాబూ ఇప్పుడు ఉత్తరం ముక్క లేదు. అంత తీరికలేని ఉద్యోగమా నీది. నువ్వు మాట్లాడినట్లు ఫోన్ చేసి మాట్లాడే అలవాటు నాకు లేదు. అయినా ఈ ఫోన్‌లలో ఎంతసేపని మాట్లాడగలను. నువ్వెట్లా వున్నావో తెలియక గాబరాగా వుంది. నీ ఉత్తరం కోసం ఎదురు చూస్తుంటాను.

.... నీ తండ్రి

***

నాన్నా!

నీ ఉత్తరం అందింది. నేనిక్కడ బాగానే వున్నాను. నేను నిజంగా తీరిక లేకుండానే వున్నాను. నాకిక్కడ ఒక కంపెనీలో ఉద్యోగం దొరికింది. పొద్దుట్నుండి అర్థరాత్రి వరకు పనే పని అనుకో. అయినా ఈ కంపెనీ వాళ్లు వాళ్ల దగ్గర పనిచేయించుకోరు. వాళ్లు నన్ను వేరే ఆఫీసుకు పని చేయడానికి పంపిస్తారు. కానీ జీతం మాత్రం ఈ కంపెనీ వాళ్లే ఇస్తారు. నేను పనిచేసే ఆఫీసువాళ్లు ఈ కంపెనీకి అద్దె కడతారట. ఆ అద్దెలోనుండే జీతంగా నాకు కొంత ఇస్తారు. జీతం నాకు సరిపోయేట్టుగానే వుంది. కానీ పని మాత్రం విపరీతం. దీనినే అవుట్ సోర్సింగ్ అంటారు నాన్నా. ప్రపంచమంతా మారిపోయింది నాన్నా. డైరెక్టుగా ఉద్యోగాలిచ్చే వాళ్లు ఎవరున్నారిప్పుడు. అయినా ఇంకా ఎన్నాళ్లీ ఉత్తరాలు, ఫోన్‌లో మాట్లాడడం నేర్చుకో. వీలయినప్పుడు ఫోన్ చేస్తుంటా.

.... నీ కుమారుడు.

***

బాబూ!

నీ ఉత్తరం అందింది. అదేమిటిరా! అద్దె కంపెనీవాళ్లు మనుషులను ఉద్యోగం కోసం అద్దెకిస్తారా! ఆశ్చర్యంగా వుందే. ఇప్పటి దాకా మన ఊళ్లో పార్టీ మీటింగులకూ, ఊరేగింపులకూ మనుషులను అద్దెకిచ్చేవారు. ఇప్పుడు ఉద్యోగాల కోసం కూడా అద్దెకిస్తున్నారా అయినా అదేంటి? ఏదో సామెత చెప్పినట్లు బంటుకింద మరో బంటూ అన్నట్లు ఈ బంటు ఉద్యోగాలు, అద్దెల బతుకులూ నీకెందుకు? మన పొలాన్ని కాస్తో కూస్తో సాగుచేసుకుని కలోగంజో తాగి బతుకుదాం.... ఈ బానిస బతుకులు మనకొద్దు బాబూ! వెంటనే మన ఊరు వచ్చేయ్..

.... నీ తండ్రి

***

తండ్రి దగ్గర నుండి ఉత్తరం చదవగానే ప్రకాశ్ మనసంతా ఆలోచనలతో నిండిపోయింది.

అవును, ఈ రోజుల్లో ఎం.సెట్ లో ర్యాంకు తెచ్చుకుని ఇంజనీర్లు అయిన వాళ్ల పరిస్థితి కూడా ఇంచుమించు ఇదే విధంగా వుంది. డబ్బయితే విపరీతంగా సంపాదిస్తున్నారే కానీ జీవితానికి సుఖం లేదు. తెల్లవారింది మొదలు అర్థరాత్రి దాకా పనిచేయాల్సిందే. అంత చేసినా ఈ పోటీ ప్రపంచంలో ఎవరి ఉద్యోగాలు ఎన్నాళ్లుంటాయో చెప్పలేని పరిస్థితి అయింది. తను ఆఫ్టాల్ గ్రాడ్యుయేట్ మాత్రమే, ఏదో కంప్యూటర్ నేర్చుకోబట్టి ఈ మాత్రమయినా బతకడం జరుగుతుంది. ఈ ఉద్యోగం మటుకు ఎన్నాళ్లుంటుందో ఏమో?....

తండ్రి రాసిన విషయాల్లో ఎంత నిజం వుంది అనుకుంటూ ప్రకాష్ ఉద్యోగాన్ని వదులుకోవడానికి సిద్ధపడ్డాడు.

"ఒరేయ్ ఏంట్రా ఇది!? పల్లెటూరికెళ్లి నువ్వు ఏం చేయగలుగుతావు? అనుభవజ్ఞులైన రైతులూ, భూస్వాములే ఇప్పుడు ఈ వ్యవసాయాన్ని నమ్ముకోలేక వ్యాపారంలోకి దిగారు. నువ్వేమో ఆ పల్లెటూరిలో పడి చస్తానంటున్నావు.

నీ ఉత్తరం అందింది. నేనిక్కడ బాగానే వున్నాను. నేను నిజంగా తీరిక లేకుండానే వున్నాను. నాకిక్కడ ఒక కంపెనీలో ఉద్యోగం దొరికింది. పొద్దుట్నుండి అర్ధరాత్రి వరకు పనే పని అనుకో. అయినా ఈ కంపెనీ వాళ్లు వాళ్ల దగ్గర పనిచేయించుకోరు. వాళ్లు నన్ను వేరే ఆఫీసుకు పని చేయడానికి పంపిస్తారు. కానీ జీతం మాత్రం ఈ కంపెనీ వాళ్లే ఇస్తారు. నేను పనిచేసే ఆఫీసువాళ్లు ఈ కంపెనీకి అద్దె కడతారట. అ అద్దెలోనుండే జీతంగా నాకు కొంత ఇస్తారు. జీతం నాకు సరిపోయేట్టుగానే వుంది. కానీ పని మాత్రం విపరీతం. దీనినే అవుట్ సోర్సింగ్ అంటారు నాన్నా, ప్రపంచమంతా మారిపోయింది నాన్నా, డైరెక్టుగా ఉద్యోగాలిచ్చే వాళ్లు ఎవరున్నారిప్పుడు. అయినా ఇంకా ఎన్నాళ్లీ ఉత్తరాలు, ఫోన్‌లో మాట్లాడడం నేర్చుకో. వీలయినప్పుడు ఫోన్ చేస్తుంటా.

వెళ్లు! నీ కర్మకు ఎవరేంచేస్తారు" అన్న స్నేహితుడి విక్రమ్ పలుకులు ఒక వైపు మనసును తొలుస్తున్నా తండ్రి ఉత్తరం ప్రకాష్‌ని సొంత ఊరికే లాక్కుపోయింది.

***

"ఏమేవ్ ఇటు చూడవే! నా మాటలంటే వీడికెంత విలువో! కొడుకులంటే అలా ఉండాలి, నాలాంటి వాళ్లకి పట్నం చదువులు చదివిన వాడు ఇంత విలువ ఇచ్చాడంటే నిజంగా గర్వించాల్సిందేనే" అన్న శంకరయ్య మాటలకు

"ఆ.. ఏం గర్వమో?ఏమో? మీరిక్కడ వ్యవసాయం వెలగబెడుతున్నారు. చాలక వాణ్ణికూడా అనవసరంగా ఈ ఊబిలోకి లాగారు. సరే పోనీలెండీ అందరు ఒకేసారి కట్టకట్టుకుని మునుగుదాం" దెప్పి పొడిచింది తులసమ్మ.

***

రోజులు గడిచిపోతున్నాయి. రెండు మూడేళ్లు వర్షాలు బాగా పడడంతో శంకరయ్య పొలమంతా సస్యశ్యామలమయింది. తన పక్కనే పొలం వున్న తమ్ముడు నారాయణ అమెరికాలో ఉండడం వల్ల ఆ పొలాన్ని కూడా శంకరయ్య సేద్యం చేస్తున్నాడు. దానిమీద వచ్చే ఆదాయాన్ని తమ్ముడి బ్యాంకు ఖాతాలో వేస్తున్నాడు శంకరయ్య. ప్రకాష్ త్వరలోనే పెళ్లి చేసుకుని ఒక ఇంటి వాడు కావలసినందున ఇంట్లో అందుకు కావాల్సిన సదుపాయాలన్నీ ఏర్పాటు చేసుకోసాగాడు. ఇంటికి ఫోన్ వచ్చింది. శంకరయ్య కూడా ఫోన్‌లో మాట్లాడడం అలవాటు చేసుకున్నాడు. ఆ వూళ్లో అత్యంత ఆధునిక సదుపాయాలున్న గల ఇల్లెవరిది అంటే శంకరయ్య ఇల్లే అని గ్రామవాసులు చెప్పుకునే పరిస్థితులేర్పడ్డాయి.

అమెరికాలో వున్న నారాయణ తరచూ ఫోన్లో మాట్లాడి ఊరి విషయాలు తెలుసుకుంటుండడం పరిపాటి అయింది. ఒకరోజు నారాయణ శంకరయ్యతో ఫోన్‌లో మాట్లాడుతూ "అన్నయ్యా! నేనిప్పుడు పూర్తిగా అమెరికా వాస్తవ్యుడిని అయిపోయాను. నువ్వు కష్టపడి వ్యవసాయం చేసి నన్ను చదివించడం వల్లే కదా నేను ఇట్లా అమెరికాలో ఉద్యోగం చేసుకుని బతకగలుగుతున్నాను. నా పిల్లలు కూడా ఇక్కడ అలవాటు పడ్డారు. వాళ్లు ఇండియా రావడానికి ఇష్టపడడం లేదు. నాకు అక్కడ పొలంతో పనేముంది. నాన్న ఏదో భాగాలు చేసి ఇచ్చినా దాని బాగోగులు నువ్వే ఇన్నాళ్లు చూస్తున్నావు. ఆ పొలం మొత్తం నువ్వే తీసుకో" అన్న నారాయణ మాటలకు శంకరయ్య పరమానంద భరితుడయ్యాడు. నిజంగా తమ్ముడు అంటే శ్రీరాముడికి లక్ష్మణుడిలాగా నాకు నారాయణ అని ఊర్లో అందరికి చెప్పుకున్నాడు. అన్న ప్రకారమే నారాయణ తన పొలాన్ని శంకరయ్యకు రిజిస్ట్రేషన్ చేయించాడు.

ఊరు క్రమేణా మారిపోతున్నది. దగ్గర్లోనే పట్టణం వుండడం, అక్కడికి ఉద్యోగానికి వచ్చిన వాళ్లు ఇక్కడ అద్దెకు ఉండి రోజూ ఉద్యోగానికి వెళ్లి వస్తూ వుండడం వల్ల ఆ ఊర్లో ఇళ్ల అద్దెలు పెరిగిపోయాయి. హోటళ్లు ఇంకా వైన్ షాపులు కూడా అక్కడ వెలిశాయి. పెద్ద పెద్ద వ్యాపారస్తులకు, బహుళజాతి సంస్థలకు కూడా ఆ ఊరిమీద కన్నుపడింది. ఇంకేముంది? పరిశ్రమలు స్థాపించడానికి ఆ వూరు అనువైనదని ప్రభుత్వాన్ని ఒప్పించగలిగారు. శంకరయ్య పొలం జాతీయ రహదారిని ఆనుకుని వుండడం వల్ల అన్నింటితో పాటు ఆ పొలాన్ని కూడా 'సెజ్'గా మార్చింది ప్రభుత్వం.

ఇన్నాళ్లూ ఎంతో ఆనందమయంగా జీవిస్తున్న శంకరయ్య కుటుంబం ఇప్పుడు శోకమయమయింది. "తనకేదో నష్టపరిహారమిస్తారట, కొడుక్కి ఉద్యోగమిస్తారట, ఎందుకీ పరిహారాలా? ఉద్యోగాలూ? అయినా తను పంటలు పండించి సస్యశ్యామలం చేసిన భూమిలో కొడుక్కి ఉద్యోగమా? మళ్లీ తన కొడుకుది అద్దెబతుకా? ఏమిటిదంతా?" అని ప్రకాష్ చేతులు పట్టుకుని విలపిస్తున్న తండ్రిని ఓదారుస్తూ "నాన్నా నువ్వేం బాధపడకు. అద్దె బతుకులు మనవి కాదు. మన పొలాన్ని కాజేసి ఫ్యాక్టరీ పెట్టుకోబోతున్న వాళ్లవి నిజంగా అద్దె బతుకులే" అన్నాడు. ఇంతలో స్నేహితుడు విక్రమ్ తన పెళ్లి శుభలేక పట్టుకొచ్చి అవాక్కయి అలాగే నిలబడ్డాడు. అప్పుడే అక్కడకు వచ్చిన తహసీల్దారు రమణారావు 'శంకరయ్యా బాధ పడకు, ఇక్కడ ఎలక్ట్రిక్ పరికరాల పరిశ్రమ స్థాపించడానికి ప్రభుత్వం భూమినిచ్చేది ఎవరో ఎన్.ఆర్.ఐకి అనుకున్నా. కానీ వారెవరో కాదు నీ తమ్ముడు నారాయణే. అమెరికాలో ఉంటూనే ఆయన తన కొడుకు అభీష్టం మేరకు ఇక్కడ పరిశ్రమ నెలకొల్పాలని ఎన్నేళ్ల నుండో ప్రయత్నాలు చేస్తున్నాడు. ఆయనకే ఈ భూమినివ్వడానికి ప్రభుత్వం సిద్ధపడింది.

ఆ మాటలు విన్న శంకరయ్య ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు.

★

కొత్త పుస్తకాలు

వియత్నాంవీరునికి వేనవేల జోహార్లు

వియత్నాం వీరుడు
ఎన్‌గుయెన్ వాన్‌ట్రాయ్
అనువాదం : పాటూరు రామయ్య
వెల : 35/-, పేజీలు : 98
ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
1-1-187/1/2
చిక్కడపల్లి, హైదరాబాద్ - 20.
ఫోన్ 27608107



1976లో సమైక్య వియత్నాం ఆవిర్భవించింది. ఈ ఆవిర్భావం వెనుక 40 లక్షలుపైగా వియాత్నామీయుల రక్తతర్పణముంది. మానవేతిహాసంలోని మహోజ్వల ఘట్టాలలో వియత్నాం వీరోచిత పోరాటం ఒకటి. ఈ పోరాటహారంలో ఒదిగిన ఆప్యాయతల సరాగం, విప్లవాచరణల కలబోత, కర్తవ్య ప్రేరణ ఎన్‌గుయెన్ వాన్‌ట్రాయ్ వీరోచిత గాథ. ఈ పుస్తకంలోని ప్రతిపేజీలోనూ ఆశయానికీ, ఆచరణకూ సంఘర్షణ అనంతరం సవ్యతా, నవ్యతా కనిపిస్తాయి. సామ్రాజ్యవాదుల కుటిల నీతి అడుగడుగునా ద్యోతకమౌతుంది.

కొత్తగా పెళ్లి చేసుకున్న ట్రాయ్ జంట అనురాగాలు, సరాగాలమయంగా నడవాల్సిన ఈ కథ అంతకంటే విశాలమైన పరిధి పరమార్థం సంతరించుకోవడం యాదృచ్ఛికం కాదు. వియత్నాం పోరాట విశిష్టతకు తోడు ట్రాయ్ దంపతుల జీవిత కథనం కూడా ఈ పుస్తకాన్ని గొప్పగా మలచింది. భర్త ఎందుకు ఆలస్యంగా వస్తాడో, ఏం చేస్తున్నాడో తెలియని భార్య ఒక్కసారిగా అతన్ని అరెస్టు చేశాకే అతని విప్లవ కార్యకలాపాల గురించి తెలుసుకోగలుగుతుంది. అతన్ని అందరూ ఎంతగా ఆరాధిస్తున్నారో చూసి ఆశ్చర్యపోతుంది. అతని గొప్పతనం తను ముందే తెలుసుకోలేకపోయానని విచారిస్తుంది. తానూ రాజకీయ చైతన్యం పెంచుకుని పోరాట యోధురాలవుతుంది. అతని వీరమరణానికి జోహారులర్పించి ముందుకు సాగుంది. పాటూరు రామయ్యగారి అనువాదం చాలా సహజంగా, సాధారణ భాషలో అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంది. ట్రాయ్, క్వ్యేన్ జైల్లో కలుసుకున్నప్పుడు వారి ప్రేమతో కూడిన బాధాతప్త సంభాషణలు మనల్ని ఆకట్టుకుంటాయి.

- లక్ష్మి

శాతవాహన సామ్రాజ్య ఆవిష్కరణ

హిమబిందు
చారిత్రాత్మక నవల
అడివి బాపిరాజు రచనలు-2
వెల : 150/-
పేజీలు : 296
ప్రతులకు
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
విజ్ఞాన్ భవన్, ఆబిడ్స్,
హైదరాబాద్-500 001

బహుముఖ ప్రజ్ఞాశాలి అడివి బాపిరాజు కలం నుంచి వెలువడిన నవలల్లో అద్భుతమైనది చారిత్రాత్మక నవల 'హిమబిందు'. 1944లో రాసిన ఈ నవల అడివి బాపిరాజు రచనా సామర్థ్యానికి, తెలుగు, సంస్కృత భాషలపై ఆయనకు ఉన్న పట్టుకు, ఆంధ్రుల చరిత్రపై ఆయన పరిశోధనాత్మక దృష్టికి చక్కని నిదర్శనం. బాపిరాజు కేవలం రచయితే కాదు, చిత్రకారుడు, కళాపిపాసి కూడా. హిమబిందు నవల ఆయనలోని రసజ్ఞతను మన కళ్ల ముందు నిలువెత్తున ఆవిష్కరిస్తుంది. ఈ నవల హిమబిందు అనే వాణిజ్యవేత్త కుమార్తె-సువర్ణశ్రీ అనే ఓ శిల్పి మధ్య అల్లిన ప్రేమ కథ. అయితే ఇది పేరుకు ప్రేమ కథే అయినా నవల మొత్తం శాతవాహనుల సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది. శ్రీముఖ మహారాజు కుమారుడు శ్రీకృష్ణ శాతవాహనుడు. చారుగుప్తుడు అనే అత్యంత ధనిక వ్యాపారవేత్త తన కూతురు హిమబిందును శ్రీకృష్ణ శాతవాహనుడికి ఇచ్చి చేయాలనుకుంటాడు. కాని, ఆమె ఓ సామాన్య శిల్పి కుమారుడైన సువర్ణశ్రీని ప్రేమిస్తుంది. నవల అనేక ఉత్కంఠభరితమైన మలుపులు తిరిగాక చివరలో వీరి వివాహమవుతుంది. బాపిరాజు తన 'రచనా మాయాజాలం'తో శాతవాహన సామ్రాజ్య వైభవాన్ని, అప్పటి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిస్థితులను అద్భుతంగా ఆవిష్కరించారు. నవల చదువుతుంటే అదంతా దృశ్య రూపంగా మన కళ్ల ముందు కదలాడుతుంటుంది. ఉత్తరాదిన మౌర్య సామ్రాజ్యం తరువాత దక్షిణాదిన ఆవిర్భవించిన మహా సామ్రాజ్యం శాతవాహనులది. ధాన్యకటకం (గుంటూరు జిల్లాలోని నేటి ధరణికోట ప్రాంతం) రాజధానిగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వరకు విస్తరించింది ఇది. హిమబిందు నవలలో చక్రవర్తి బౌద్ధ మతాన్ని అవలంబించినట్లు కనబడుతోంది. ఇది చారిత్రాత్మక నవల కావడం వల్లనేమో రచయిత పూర్తిగా గ్రాంథికంలో రాశారు. అడుగడుగునా సంస్కృతాంధ్రాలతో కూడిన సంక్లిష్టమైన సమాసాలు కనబడతాయి. 'నీ దేహము జృంభా విస్ఫురన్నృత్యా ముఖదంష్ట్రయగు గాక'...'సముద్రఘోషాగాంధర్వము సర్వదిశల నావరింప యథోచితవేషుడై, సూర్యుని రథాశ్వములవలె కలశాంభోధీవీచికోపమానములైన ధవళ తురంగములు'..ఇలా నవల ఆసాంతం అనేక క్లిష్టమైన పదాలతో సాగుతుంది. కొన్ని చోట్ల 'దాన వీర శూర కర్ణ' సినిమాలో దుర్యోధన పాత్రలో ఎన్టీఆర్ గుక్క తిప్పుకోకుండా చెప్పే డైలాగుల మాదిరిగా ఉంటుంది. అయితే ఈ నవల చదివిన తరువాత అంతటి భాష లేకపోతే తేలిపోతుందేమోననే భావన కలుగుతుంది. చాలా పదాలకు నిఘంటువు పెట్టుకొని అర్థాలు వెతుక్కోవాలి. కొన్ని చారిత్రక అంశాలకు సంబంధించి రచయిత ఫుట్‌నోట్స్ ఇచ్చారు. నవలలో వర్ణన చాలా గొప్పగా ఉంది. ఎడ్ల పందాలకు సంబంధించిన సన్నివేశాలు చదువుతుంటే 'బెన్‌హర్' సినిమా కళ్ల ముందు మెదులుతుంది. తెలుగు భాష మీద ముక్కువ ఉన్నవారికి నవల మర్చిపోలేని అనుభూతిని కలిగిస్తుంది. తెలుగు అంతంత మాత్రం వచ్చినవారికి అసలు అర్థం కాదు.

- ఎం. నాగేందర్

నవ్వుల్ - పువ్వుల్

గొర్రెల కాపరి

లారీ డ్రైవర్ : ఏయ్ గొర్రెల కాపరి! రోడ్ మొత్తం గొర్రెలను తోలుతున్నావ్. పక్కకు తోలు.

గొర్రెల కాపరి : ఈ రోడ్ నీ ఒక్కరి సొత్తా. ఉదయం సాయంత్రం, పగలు రాత్రి అనే తేడా లేకుండా లారీ నడుపుతావు. ఏదో నా గొర్రెలు ఇప్పుడే రోడ్డెక్కాయి. కొద్దిసేపు ఆగు.

ఒక్క నల్లి

(ఓసారి రష్యన్ రచయిత మక్సీమ్ గోర్కీ ఇటలీ వెళ్లాడు. ఓ హోటల్లో దిగాడు. ఆ మరునాడు)

హోటల్ యజమాని: ఏవండీ రాత్రి బాగా నిద్ర పట్టిందా?

గోర్కీ: నిద్రా పాడా? నల్లులు రాత్రంతా నిద్రపోనివ్వలేదు.

యజమాని: ఏంటీ...నా హోటల్లో నల్లులా? ఏది ఒక్కటంటే ఒక్క నల్లిని చూపించండి!

గోర్కీ: అవునండీ. మీ హోటల్లో ఒక్క నల్లి లేదు. సపరివారసమేతంగా పిల్లాపాపలు, హితులు, స్నేహితులతో తులతూగుతున్న నల్లుల గుంపులున్నాయి. ఒక్కదాన్ని చూపడం కష్టమే.

ఎలుకల బోను

(సంగీత స్నేహితురాలి ఊరు బయలుదేరుతుంది. అయితే ఆమె చెప్పిన ఎలుకల బోను ఒకటి కొనుక్కెళదామని షాపుకెళ్లింది)

సంగీత: ఇదిగో బాబూ! నాకు ఒక ఎలుకల బోను ఇవ్వు. అర్జంట్. ట్రైన్ పట్టుకుని వెళ్లాలి.

షాపువాడు: సారీ మేడమ్! మా దగ్గర ట్రైన్ పట్టేంత బోనులు లేవు.

అవసరం

రోగి: డాక్టర్! నా చెవిలో ఇరుక్కున్న 50 పైసల బిళ్లలను తీయాలి. పోయిన నెలలో ఇరుక్కున్నాయి.

డాక్టర్: పోయిన నెలలోనా! మరి ఇంత కాలం ఎందుకు ఆగారు?

రోగి: ఇప్పటి వరకు వాటితో అవసరం రాలేదు డాక్టర్.

బడాయిలు

(ఇద్దరు పారిశ్రామికవేత్తల భార్యలు బడాయిలు పోతుంటారు)

మాధవి: నేను నా చీరలను పాలతోనే ఉతుకుతాను. పైగా గ్రీసు నుంచి వచ్చిన పాలైతే చీరలు మరింత మెరుస్తాయంట. అందుకే అక్కడి నుంచే పాలు తెప్పించి ఉతుకుతాను.

సరోజ: నేను నా వజ్రాలను ఫ్రెంచి నుంచి తెప్పించిన మద్యంతో శుభ్రం చేస్తాను. నువ్వు నీ నగలు ఎలా శుభ్రం చేస్తావు?

మాధవి: ఆ... నా నగలు మురికిపడితే శుభ్రం చేయను. పారేస్తాను.

ష్యూర్

(ఓసారి పార్టీలో ఒక రచయిత వెబ్‌స్టర్‌ను కలిశాడు)

రచయిత: మీకు తెలుసా మిస్టర్ ! ఈ ప్రపంచంలో 'సు'ను 'షు'గా పలికేది ఒక్క 'సుగర్' విషయంలోనే.

వెబ్‌స్టర్: ఆ ఒక్క పదాన్నేనా! 'ష్యూర్'గా తెలుసా?

మర్చిపోయా?

అపరిచితుడు: ఏంటి సార్? ఇందాకటి నుంచి చూస్తున్నాను. మీరు ఆ రౌండ్ డోర్ చుట్టూ తిరుగుతున్నారేంటి?

పెద్దాయన: అదే నేనూ ఆలోచిస్తున్నా . అసలు నేను లోపలికి వెళ్లాలనుకున్నానా? బయటికి రావాలనుకున్నానా? గుర్తు వచ్చి ఛావడంలేదు.

ఎరుపు కొవ్వొత్తి

(ఓ అమెరికన్ ఆఫ్రికాలో పర్యటిస్తూ జబ్బు పడ్డాడు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన వారి తల దగ్గర ఎరుపు రంగు కొవ్వొత్తి వెలిగించే సంప్రదాయం వుంది. అమెరికన్ తన పనివాడితో...)

అమెరికన్: ఈ నగరంలో తక్కువ కొవ్వొత్తులు వెలిగించిన డాక్టర్ని తీసుకురా.

(పనివాడు వెళ్లి ఓ డాక్టర్ని వెంటబెట్టుకొస్తాడు)

అమెరికన్: మీరు ఎన్ని ఎరుపు రంగు కొవ్వొత్తులు వెలిగించారు?

డాక్టర్: ఒక్కటంటే ఒక్కటి సార్.

అమెరికన్: సంతోషం. మీరు ఎప్పటి నుంచి ప్రాక్టీస్ చేస్తున్నారు?

డాక్టర్: నిన్నేనండీ.

- కె. సాహిల్

జోక్స్ బాగా వేస్తారా? మరైతే ఆలస్యం ఎందుకు! కార్డు మీద రాసి పంపండి. పాఠకులను కడుపుబ్బ నవ్వించండి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, ఎం.హెచ్.భవన్, ప్లాట్‌నెం.21/1, ఆజామాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్

రంగులు పులిమేద్దాం

చీమ జిరాఫీతో మాట్లాడేదెలా!



ఆరు తేడాలేవి?

కవల చేపలేవి?

కింద బోలెడన్ని చేపలున్నాయా? వాటిలో రెండు ఒకేలా వున్నాయి. అవి ఏవో చెప్పుకోండి చూద్దాం.





చుక్కలు కలిపేద్దాం



మాటల కోట - 15

రూపకల్పన : వెంకట సుబ్బారావు కావూరి

1	2		3	4	■	5	6	7
8		■	9			■	10	
11		■	12		■	13		■
	■	14	■	■	15		■	16
■	17			18		■	19	
20		■	■	21		■		■
22		23	24	■	■	25	■	26
	■	27		28	■	29	30	
31			■	32				

అడ్డం :

1. గోలగోల చేసి ప్రస్తుత పార్లమెంటు సభ్యులు పెంచుకున్నది (5)
5. ఇప్పటిదాకా చీటికీ మాటికీ అల్లుళ్లు ఈ పాస్పు ఎక్కుతారని అపవాదు. ఇప్పుడు ఏకంగా పార్లమెంటు సభ్యులూ వాళ్ల జీతభత్యాల కోసం ఇదే పాచిక ప్రయోగించారట మరి. (3)
8. వెయ్యి వందలు (2)
9. ప్రయాణం. ప్రజాశక్తి దినపత్రికలో విదేశీ వార్తల శీర్షిక ఇదే. (3)
10. అమ్మో! మంట, మంట. గుంటూరు దీనికి ప్రసిద్ధి. (2)
11. సూక్ష్మ భాగం. (2)
12. పల్లెటూరి నాన్న తిరగబడ్డాడు. (2)
13. ఒడ్డు (2)
15. చిన్నదైన, మెగాస్టార్ ముద్దుపేరు (2)
17. తెలుగునాట నిన్నమొన్నటిదాకా విన్పించిన కిరోసిన్ వ్యవహార నామం. (5)
19. ఇరుకు సందు (2)
20. మందగమనానికి ఈ ప్రాణిని చెప్పుకుంటాం. (2)
21. తక్కువ అటు నుంచి ఇటు.(2)
22. కత్తి (4)
27. తలుపు (3)
29. ఇటు నుంచయినా, అటు నుంచయినా ఒకేలా పలికే వస్త్రం చెల్లాచెదురయింది. (3)
31. వార్త, సమాచారం గజిబిజయ్యింది.(3)
32. శీతోష్ణస్థితి. గతంలో రేడియో, ఇప్పుడు టీవీలు దీనిని ప్రసారం చేస్తుంటాయి. (5)

నిలువు :

1. పోపులో ముఖ్యమయిన కర్రగాని కర్ర. (4)
2. వెంటనే (3)
3. త్యాగం చేశాడో? లేదో? కానీ ప్రసిద్ధ తెనుగు వాగ్గేయకారుడు. (3)
4. కిందనుంచి ఆచరణలోకి తేవటం. (3)
6. అడ్డం ఎనిమిది దీర్ఘరూపం.(3)
7. చేయి. (2)
13. పద్ధతి, రీతి. (2)
14. మేఘం వ్యావహారికం. (2)
15. చిరుత పులి పొట్టిగా (3)
16. రాఖీ కట్టాలిగా సోదరిని పిలవండి మరి. (2)
17. మహా తొందర. (3)
18. రంగవల్లిని ఇలా అంటాం కదా? (2)
19. కదలిక, మార్పు. (2)
20. ఆకలవుతుందని చెప్పటం. (4)
23. విచారణ, దర్యాప్తు, తెలుసుకోవటం. (3)
24. కింద నుంచయితే తోక. (2)
25. ఖరీదు , ప్రాముఖ్యత (3)
26. ఉప్పు, నాస్తికవాది. గోరా పెద్ద తనయుడు (3)
28. కిందనుంచి ఏటవాలు. (2)
30. పూర్ణం ఎగిరిపోయిన తీరిన కోరిక. (2)

మాటలకోట - 14 జవాబు

1 ప్ర	2 జా	శ	3 క్తి	■	4 ఆ	5 రా	ధ	6 న
7 క	లం	■	8 ము	దు	స	లి	■	వ
ట	■	9 మా	వి	■	నం	■	10 క	త
11 న	12 డ	వ	■	13 తే	■	14 ర్ణం	వ	■
■	ప	■	15 మ	లు	16 పు	■	17 నం	18 ది
19 క	వ	డ	■	■	20 రి	21 వ	■	నం
ళా	■	■	22 సె	23 గ	■	న్నె	24 ది	■
25 ని	26 రు	27 డు	■	28 రు	ణం	■	29 ట	30 మా
31 ధి	వ	మా	ర	ప	■	32 త	పు	ను



శుభం

కనకపురిలో నివసించే కామేశంకు మూఢనమ్మకాలు ఎక్కువ. బయట అడుగు పెట్టాలంటే శకునం చూడనిదే కదలడు. అత్యవసర పని అయితే అసలే చెప్పక్కర్లేదు. కామేశం తండ్రి కనకయ్యకి ఉన్న నమ్మకాలు క్రమేణా అతనికి వచ్చేశాయి.

పిల్లి ఎదురైతే అశుభంగా భావించేవాడు. పిల్లి కన్పించినా, వితంతువు ఎదురొచ్చినా అపజయం కలుగుతుందని నమ్మేవాడు. దానికి తోడు అతడు పుట్టింది, పెరిగింది, ఉంటుంది పల్లెటూరు కావడంతో ఆ నమ్మకాలు ఇప్పటికీ పాటిస్తున్నాడు.

కొన్నాళ్లకి కామేశం తల్లీ, తండ్రి మరణించడం, అతడి ఆస్తిని దాయాదులు కాజేయడంతో పూట గడవడం కష్టమైంది. దారీతెన్నూ తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్న అతనికి దూరపు బంధువు విశ్వం గుర్తుకు వచ్చాడు.

విశ్వం అతని తల్లి తరుపు బంధువు. తల్లి బతికుండగా విశ్వం మంచితనం, గొప్పతనం గురించి ఎన్నోమార్లు చెప్పింది. అందువల్ల తనకు ఈ ఆపద సమయంలో ఏదైనా దారి చూపుతాడని నమ్మకం కలిగి అక్కడికి బయల్దేరాడు.

విశ్వం రాజధానిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మంచి స్థితిలో ఉన్నాడు. అతనికి నగరంలో పరపతి, పలుకుబడి ఉన్నాయి. అయితే అతడు నాస్తికుడు.

తన ఇంటికి వచ్చిన కామేశాన్ని గుర్తించి, కుశల ప్రశ్నలు వేసి అతిథి మర్యాదలు ఘనంగానే చేయించాడు. తరువాత విశ్రాంతి వేళలో కామేశం వచ్చిన పని తెలుసుకున్నాడు.

దానికి విశ్వం 'ఈ నగరంలో నాతో పనులు చేయించుకున్న పెద్ద మనుషులు చాలామంది వున్నారు. నేను సిఫారసు ఉత్తరం రాసి నీ పరిచయంతో కూడిన కాగితం ఇస్తాను. వారి పేర్లు, చిరునామాలు రాసిస్తాను. నువ్వు వారిని కలిస్తే వారి ఇంట్లో గానీ, కార్యాలయంలో గానీ నీ అర్హతకు సరిపడే ఉద్యోగం తప్పక ఇస్తారు' అని చెప్పాడు నమ్మకంగా.

కామేశం ఆ మాటలతో ఊరట చెందాడు. మరునాటి నుండి తన ప్రయత్నం ప్రారంభించాడు. ప్రతిరోజు వెళ్లి కొంతమందిని కలిసేవాడు. వారంతా విని ప్రస్తుతం ఖాళీలేదని చెప్పేవారు. అలా పది పదిహేను రోజులు గడిచిన పిదప అతనికి విసుగు కలిగింది. ఆ విసుగులో తను శకునం చూడకుండా వెళ్లబట్టే పనిదొరకడం లేదని గుర్తొచ్చింది.

ఆ విషయం విశ్వంతో చెప్పి 'నాకు శకునం చూడందే బయటకు వెళ్లే అలవాటు లేదు. ఇక్కడికొచ్చిన తర్వాత వీలు కుదరడం లేదు. అందుకే నాకు పని దొరకడం లేదు' అని చెప్పి బాధపడ్డాడు కామేశం.

దానికి విశ్వం 'అలాగా! మన పొరుగింటి మంగమ్మది చాలా దశగల ముఖమని అంతా అంటుంటారు. రేపు ఆ అమ్మాయి ఎదురురాగా నువ్వు బయల్దేరు!' అని చెప్పడంతో కామేశం సంబరపడిపోయాడు.

మరునాడు విశ్వం చెప్పినట్లుగానే కామేశం పనిమీద బయటకు వెళ్లాడు. అదేంటో కానీ ఆశ్చర్యంగా అతనికి ఒక కార్యాలయంలో పని దొరికింది. అతడి సంతోషానికి అంతులేదు.

ఆ సాయంత్రం విశ్వంను కలిసి 'మంగ ఎదురొస్తే పని జరుగుతుందని తెలిసీ ముందే ఎందుకు చెప్పలేదు. ఈ ఉద్యోగం ఇంకా ముందుగానే నాకు వచ్చి వుండేది' అని అతని చేతిలో మిఠాయి పెట్టి చెప్పాడు. విశ్వం మౌనంగానే వున్నాడు.

కామేశం పక్క ఇంట్లో వుండే మంగమ్మని కూడా కలిసి మిఠాయి ఇచ్చి శుభవార్త చెప్పాలని వెళ్లి శిల్పంలా నిల్చుండిపోయాడు. కారణం! మంగమ్మ వితంతువు. ఆమె భర్త ఫొటో గోడకు వేళ్లాడుతోంది. అతనికి నోట మాట రాలేదు. వెనక్కి వచ్చి తను చూసింది చెప్పాడు.

అప్పుడు విశ్వం 'మంగమ్మది నిజంగా దశగల ముఖమని అంతా చెప్పకునేవారు. అంతా ఆమెను ఎదురురమ్మని కోరేవారు. ఆమె గుడి పూజారి గారి అమ్మాయి. పెళ్లయిన ఏడాదికే ఆమె భర్త పాము కరిచి చనిపోయాడు. నీవి మూఢనమ్మకాలని నేను మామూలుగా చెబితే నువ్వు నమ్మవు కదా! నేను ఎలాగూ ఈ శకునాల లాంటివి నమ్మను. కానీ నీ కోసం నమ్మినట్లు నటించి మంగమ్మని నీకు ఎదురు రమ్మని బతిమాలాను. ఆమె ఎదురొస్తే గతంలో ఎలా శుభం జరిగిందో ఇప్పుడు వితంతువయ్యాక కూడా శుభం జరిగింది కదా! అలా వితంతువు ఎదురొస్తే అపజయం కలుగుతుందని నమ్మే విషయం తప్పని తేలింది కదా! ఇవేవీ కాదు కానీ అసలు విషయం మరొకటుంది. పది పదిహేను రోజుల బట్టి వారడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడంతో నీలో అనుభవం పెరిగింది. అందువల్ల ఈ రోజు నీకు పని దొరికింది' అని సుదీర్ఘంగా చెప్పాడు విశ్వం.

కామేశం ఆరోజు నుండి మూఢనమ్మకాలు వదిలేశాడు.

ఎన్. ఉమామహేశ్వరరావు



ఇల్లు ఇలా కూడా...



ఈ ఫొటోలు చూశారుగా. ఏమనిపిస్తోంది? ఇల్లంటే ఇల్లూ కాదు గూడంటే గూడూ కాదూ... పదిలంగా కట్టుకున్న పొదరిల్లూ మాదీ.. అన్న పాట గుర్తొస్తోందా! మాక్కూడా అంతేనండీ. కాకపోతే ఎక్కడో ఏ గడ్డమీదో వున్న వారికి కూడా మన తెలుగుపాట వినిపించినట్టుంది. ఇలా రకరకాల పళ్లు, తినుబండారాలతో ఇళ్లు కట్టేశారు. "ఇలా కూడా ఇల్లు కట్టొచ్చు" అని చేసి చూపించేశారు. మీరు కూడా మీ ఊహలకు పదును పెడితే వీటిని తలదన్నే ఇళ్లు కట్టేయొచ్చు. ఏమంటారు?!